


వార్తాప్రభ
RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 23 | సంచిక : 121 | ది. 17-07-2024 | విజయవాడ | బుధవారం | పేజీలు : 8 | వెల : రూ. 1/-

## మొహర్రం సందర్భంగా వైయస్ జగన్ సందేశం

**అమరావతి :జులై 16 (వార్తా ప్రభ ప్రతినిధి)** ముస్లిం సోదరులు పాటించే మొహర్రం.. త్యాగానికి, ధర్మ పరిరక్షణకు ప్రతీక అని, మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. మహ్మద్ ప్రవక్త మనవడు హజ్రత్ ఇమామ్ హుస్సేన్ బలిదానానికి మొహర్రం ప్రతీక అని పేర్కొన్నారు. ఇస్లామిక్ క్యాలెండర్లో మొదటి నెల కూడా మొహర్రం అని చెప్పారు. ఈ పవిత్ర సంతాప దినాలు రాష్ట్రంలో మత సామరస్యానికి, సమైక్యతకు ప్రతిబింబంలా నిలుస్తాయని వైయస్ జగన్ తన సందేశంలో పేర్కొన్నారు.

# సుప్రీంకోర్టుకు ఇద్దరు కొత్త జడ్జిల నియామకం

- జస్టిస్ ఎన్ కోటీశ్వర్ సింగ్, జస్టిస్ ఆర్ మహదేవన్‌ల నియామకానికి రాష్ట్రపతి ఆమోద ముద్ర
- ప్రకటించిన కేంద్ర న్యాయశాఖా మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్
- మణిపూర్ నుంచి సుప్రీంకోర్ట్ జడ్జిగా పదోన్నతి పొందిన తొలి వ్యక్తిగా చరిత్ర సృష్టించిన జస్టిస్ కోటీశ్వర్ సింగ్



**న్యూ ఢిల్లీ,** సుప్రీంకోర్టుకు కొత్త జడ్జిలుగా జస్టిస్ ఎన్ కోటీశ్వర్ సింగ్, జస్టిస్ ఆర్ మహదేవన్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదముద్ర వేశారు. ఈ విషయాన్ని న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ 'ఎక్స్' వేదికగా ప్రకటించారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల మేరకు కొత్త న్యాయమూర్తులను నియమించామని, సుప్రీంకోర్ట్ ప్రధాన న్యాయమూర్తిని సంప్రదించిన అనంతరం నియమించామని పేర్కొన్నారు.కాగా వీరిద్దరికీ పదోన్నత కల్పిస్తూ ఇదివరకే సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు చేసింది. దీనికి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. కొత్తగా చేరిన ఇద్దరు జడ్జిలతో కలుపుకొని సుప్రీంకోర్టులో ప్రధాన న్యాయమూర్తి సహా మొత్తం జడ్జిల సంఖ్య 34కు చేరింది.


### మణిపూర్ నుంచి తొలి సుప్రీం జడ్జి

ప్రస్తుతం జమ్మూ కశ్మీర్, లడఖ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ ఎన్ కోటీశ్వర్ సింగ్ మణిపూర్ నుంచి సుప్రీంకోర్టు జడ్జిగా పదోన్నతి పొందిన మొదటి వ్యక్తిగా చరిత్ర సృష్టించారు. మణిపూర్ మొదటి అడ్వకేట్ జనరల్ ఎన్ ఇబోటోంబి సింగ్ కుమారుడే జస్టిస్ కోటీశ్వర్ సింగ్. ఢిల్లీ విశ్వవిద్యాలయం పరిధిలోని కిరోరి మాల్ కాలేజ్ అండ్ క్యాంపస్ లా సెంటర్‌లో న్యాయశాస్త్రం చదివారు. 1986లో న్యాయవాదిగా కెరియర్ మొదలుపెట్టారు. జడ్జిగా పదోన్నత పొందడానికి ముందు మణిపూర్ అడ్వకేట్ జనరల్‌గా కూడా విధులు నిర్వర్తించారు. గౌహతి హైకోర్టు, మణిపూర్ హైకోర్టులలో పనిచేశారు.

### 9 వేలకుపైగా కేసులు వాదించిన జస్టిస్ మహదేవన్

ఇక జస్టిస్ మహదేవన్ విషయానికి వస్తే ప్రస్తుతం ఆయన మద్రాసు హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా ఉన్నారు. చెన్నైలో జన్మించిన ఆయన మద్రాసు లా కాలేజీలో చదువుకున్నారు. న్యాయవాదిగా 9,000లకు పైగా కేసులు వాదించారు. తమిళనాడు ప్రభుత్వానికి అడిషనల్ గవర్నమెంట్ ప్లీడర్‌గా(పన్నులు), మద్రాసు హైకోర్టులో భారత ప్రభుత్వానికి అడిషనల్ సెంట్రల్ గవర్నమెంట్ స్టాండింగ్ కౌన్సెల్‌గా, సీనియర్ ప్యానెల్ న్యాయవాదిగా కూడా పనిచేశారు. 2013లో మద్రాసు హైకోర్టు న్యాయమూర్తిగా ఆయనకు ప్రమోషన్ వచ్చింది.

# ఉచిత ఇసుక విధానంలో మంత్రులు, ఎమ్మెల్యేలు జోక్యం చేసుకోవద్దు- సీఎం చంద్రబాబు




**అమరావతి: జులై 16 (వార్తా ప్రభ ప్రతినిధి)**ఉచిత ఇసుక విధానంలో మంత్రులు, ఎమ్మెల్యేలు జోక్యం చేసుకుని చెడ్డపేరు తెచ్చుకోవద్దని సీఎం చంద్రబాబు సూచించారు. కేబినెట్ భేటీ ముగిశాక రాజకీయ అంశాలపై మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చించారు. అక్టోబరు తర్వాత ఇసుక రీచులన్నీ అందుబాటులోకి వస్తాయన్నారు. బోట్ సొసైటీలకు కూడా అనుమతి ఇస్తున్నామని,డంప్ యార్డుల్లో 43 లక్షల టన్నుల ఇసుక ఉందన్నారు. వచ్చే 3 నెలల్లో కోటి టన్నుల ఇసుక అవసరమని,నదుల్లో పూడిక, బోట్ సొసైటీల ద్వారా 80 లక్షల టన్నుల ఇసుక వస్తుందన్నారు. కొత్త మంత్రులు ఎప్పటికప్పుడు అవగాహన పెంచుకోవాలనీ, లోటు బడ్జెట్ ఉందని గ్రహించి మంత్రులు పనిచేయాలన్నారు. శాఖల సంబంధిత అంశాలపై ప్రతినెలా సమీక్ష చేయాలనీ, మంత్రులు తమ శాఖల పరిస్థితిని ప్రజలకు వివరించాలన్నారు. వివాదాలు లేకుండా ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకోవాలనీ, రాష్ట్ర ప్రయోజనాల కోసమే ఢిల్లీ వెళ్తున్నామని చెప్పారు. ఈనెల 22 నుంచి ఐదు రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు ఉంటాయనీ, పంటల బీమా పథకం అమలుకు ముగ్గురు మంత్రులతో కమిటీ వేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం ప్రీమియం కట్టకుండా రైతులను మోసం చేసిందని చంద్రబాబు వివరించారు. కాకినాడలో ద్వారంపూడి చంద్రశేఖర్రెడ్డి బియ్యం అక్రమాలపై మంత్రి వర్గంలో చర్చ జరిగినట్టు సమాచారం. తండ్రి పౌరసరఫరాల కార్పొరేషన్ ఛైర్మన్, కొడుకు ఎమ్మెల్యే, ఇంకో కుమారుడు రైస్ మిల్లర్ల అసోసియేషన్ ఛైర్మన్. ఈ ముగ్గురూ కలిసి బియ్యం రీ సైక్లింగ్ చేసి కిలో రూ.43కి ఎగుమతి చేశారని ఆక్షేపించారు. దీనిపై సమగ్ర దర్యాప్తు జరగాలని నాదెండ్ల మనోహర్ తెలిపారు. వచ్చే మంత్రివర్గ సమావేశంనాటికి ఏం చేద్దాం అనే దానిపై విధివిధానాలతో రావాలని నిర్ణయించారు. పలు అంశాలపై మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది.

# పారదర్శకంగా ప్రజాహిత పాలన అందించండి

- కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గనిర్దేశన
- జిల్లాల కలెక్టర్లకు పలు ఆదేశాలు జారీచేసిన సీఎం




**హైదరాబాద్ : జులై 16 (వార్తా ప్రభ ప్రతినిధి)**పారదర్శకంగా ప్రజాహిత పాలనను అందించటమే తమ ప్రభుత్వం ఎంచుకున్న మొదటి ప్రాధాన్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజల సంక్షేమంతో పాటు అభివృద్ధిని సమతుల్యం చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని చెప్పారు. ప్రభుత్వ ప్రాధాన్యతలతో పాటు ప్రజల ప్రయోజనాలను అర్థం చేసుకొని పని చేయాలని జిల్లా కలెక్టర్లకు సీఎం దిశా నిర్దేశం చేశారు. సచివాలయంలో మంగళవారం జరిగిన జిల్లా కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క , మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహ , పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , జూపల్లి కృష్ణారావు , తుమ్మల నాగేశ్వరరావు , సీతక్క , కొండా సురేఖ , రాష్ట్ర ప్రణాళిక బోర్డు ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి , ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు సదస్సును ప్రారంభించగా, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గారు ప్రారంభోపన్యాసం చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి గారితో పాటు అన్ని శాఖల కార్యదర్శులు, అన్ని జిల్లాల కలెక్టర్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు.అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... తమ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత జిల్లా కలెక్టర్లతో ఇది రెండో సమావేశమని, ప్రభుత్వానికి కళ్లు, చెవులు మీరేనని సీఎం గుర్తు చేశారు. జిల్లా స్థాయిలో ప్రభుత్వానికి వారధులు.. సారథులు మీరేనని అన్నారు. ఇటీవలే రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు సమర్థులైన యువ కలెక్టర్లను నియమించామని, రాజకీయ ఒత్తిళ్లు, ఎలాంటి రాగద్వేషాలు లేకుండా కలెక్టర్ల బదిలీలు చేపట్టామన్నారు. ఐఏఎస్ అధికారుల కెరీర్లో జిల్లా కలెక్టర్లుగా పని చేయటమే అత్యంత కీలకమైన అవకాశమని సీఎం అన్నారు. ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలుండే బాధ్యతలతో పాటు క్షేత్ర స్థాయిలో అన్ని అంశాలపై అవగాహన వస్తుందని, జిల్లాల్లో పని చేసిన అనుభవమే భవిష్యత్తులో ఉపయోగపడుతుందని అన్నారు.

**అర్హులైన అందరికీ ఆరు గ్యారంటీలు** ఇప్పటికే ప్రకటించిన ఆరు గ్యారంటీలను రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయాలనేది ప్రభుత్వ ధ్యేయమని సీఎం పునరుద్ఘాటించారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకొని గృహ జ్యోతి, మహాలక్ష్మి గ్యాస్ సిలిండర్ పథకాలకు అర్హులెవరికైనా ఈ పథకం వర్తించకపోతే.. తమ ఆధార్, రేషన్ కార్డు, లేదా గ్యాస్ కనెక్షన్ నెంబర్, విద్యుత్తు సర్వీసు నెంబర్లు సరిచేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం ఇచ్చిందని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. అన్ని జిల్లా కేంద్రాలు, మండల కేంద్రాల్లో ప్రజా పాలన సేవా కేంద్రాలు పని చేసేలా చూడాలని, అవసరమైతే ప్రజావాణి జరిగే రోజున కలెక్టరేట్లలోనూ సేవాకేంద్రం ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. ఇప్పటివరకు గృహజ్యోతికి 5.89 లక్షల మంది, అయిదు వందలకు గ్యాస్ సిలిండర్ పథకానికి 3.32 లక్షల మంది సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకున్నట్లు అధికారులు వివరించారు. పెండింగ్ లో ఉన్న ధరణి సమస్యలను వీలైనంత తొందరగా పరిష్కరించాలని కలెక్టర్లను సీఎం ఆదేశించారు. 'ధరణి సమస్యల పరిష్కారానికి మార్చి 1 నుంచి మార్చి 15 వరకు రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ డ్రైవ్ నిర్వహించింది. ఇప్పటికే ధరణి సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా కమిటీని ఏర్పాటు చేసింది. అప్పటి నుంచి ఇప్పటివరకు 1,61,760 దరఖాస్తులను ప్రభుత్వం పరిష్కరించిందని, కొత్తగా 1,15,308 దరఖాస్తు చేసుకున్నారని అధికారులు వివరించారు. ధరణిలో దరఖాస్తులను తిరస్కరిస్తే అధికారులు తిరస్కరణకు కారణాన్నికూడా తప్పకుండా నమోదు చేసేలా చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. ఆగస్టు 15లోగా పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులను పరిష్కరించాలని గడువు నిర్ణయించారు. మహిళా స్వయం సహాయక సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందని సీఎం ప్రకటించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 64 లక్షల మంది సభ్యులున్నారని, కోటి మందిని సభ్యులుగా చేరేలా స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీరిదిద్దాలనేది ప్రభుత్వ సంకల్పమని సీఎం ప్రకటించారు. అయిదేండ్లలో రూ. లక్ష కోట్ల బ్యాంక్ లింకేజీ రుణాలు అందించే లక్ష్యంతో పని చేయాలన్నారు. మహిళా సంఘాల కార్యకలాపాలకు, చేపట్టే వ్యాపారాలకు తమ వినూత్న ఆలోచనలు కూడా జోడించాలని కలెక్టర్లకు సూచించారు. ఆర్టీసీలో కొత్తగా అవసరమయ్యే అద్దె బస్సులు కూడా మహిళా సంఘాలకు ఇచ్చే విషయాన్ని పరిశీలించాలని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోనూ ప్రభుత్వ భూములు, చెర్వులు, కుంటలు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని సీఎం కలెక్టర్లను అప్రమత్తం చేశారు. అవసరమైతే జియో ట్యాగింగ్ లాంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి కమాండ్ కంట్రోల్ సెంటర్తో అనుసంధానం చేసి.. ప్రభుత్వ భూములపై నిఘా ఉంచాలని సీఎం సూచించారు. ఆసుపత్రుల నిర్వహణపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని సీఎం చెప్పారు. స్థానికంగా స్వచ్ఛంద సంస్థల సహకారం, పరిశ్రమల నుంచి సీఎస్ఆర్ నిధులు తీసుకోవాలని, వ్యాపార వాణిజ్యవేత్తల భాగస్వామ్యం తీసుకొని వాటి నిర్వహణ మెరుగుపరిచే విధానాన్ని అవలంబించాలని సూచించారు. అనుభవజ్ఞులైన స్పెషాలిటీ డాక్టర్లను ఆసుపత్రుల నిర్వహణ బాధ్యతల నుంచి తప్పించి వైద్య సేవలకు వినియోగించుకోవాలని, మిగతా డాక్టర్లకు నిర్వహణ బాధ్యతలు అప్పగించాలని సీఎం సూచించారు.

# జిపిఎస్ పై గెజిట్ ఉత్తర్వుల నిలుపుదల హర్షణీయం

- దురదృష్టకర రోజులుపోయాయి
- రానున్నవి ఉద్యోగులకు మంచి రోజులే
- గత ప్రభుత్వం ఉద్యోగుల బకాయిలపై శ్వేత పత్రం విడుదల చేయండి
- ఏపీ ఎన్జీవో నేతలు కె.వి. శివారెడ్డి, పురుషోత్తం నాయుడు, విద్యా సాగర్




**విజయవాడ :జులై 16 (వార్తా ప్రభ ప్రతినిధి)** గత ప్రభుత్వం ఉద్యోగుల అభీష్టానికి వ్యతిరేకంగా సి పి ఎస్ కు ప్రత్యామ్నాయంగా నిరంకుశంగా అమలు చేయాలని ప్రయత్నించిన గ్యారెంటీ పెన్షన్ స్కీం (జి.పి.ఎస్.) గాజెట్ ఉత్తర్వులను కూటమి ప్రభుత్వం నిలుపుదల చేస్తున్నట్లు ప్రకటించడం రానున్న రోజుల్లో ప్రభుత్వ ఉద్యోగులకు జరిగే మంచి కార్యక్రమాలకు శుభ పరిణామమని గతప్రభుత్వం ఉద్యోగులకు యిచ్చిన మోసపూరిత వాగ్దానాలు చెల్లించాల్సిన బకాయిలు పై శ్వేత పత్రం విడుదల చేయాలని కె.వి. శివారెడ్డి అన్నారు. గాంధీ నగర్ లోని ఎన్జీవో హెూం లో మంగళవారం రాష్ట్ర సంఘ ప్రధానకార్యదర్శి సిహెచ్. పురుషోత్తమ నాయుడు, జిల్లా అధ్యక్షుడు ఎ.విద్యాసాగర్ తో కలసి శివారెడ్డి పత్రికా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడారు. నూతన ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేసిన తొలి మాసంలోనే ప్రభుత్వ ఉద్యోగులకు నిర్ణీత వ్యవధిలో ఒకటో తేదీన జీతాలను జమ చేయడం పట్ల ఉద్యోగులందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. వేతనాలతో పాటు రానున్న రోజుల్లో కూడా ప్రభుత్వ ఉద్యోగుల పాత బకాయిల విషయంలో కూడా సానుకూలంగా ఉద్యోగులకు మేలు చేస్తుందని నమ్ముతున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఉద్యోగులందరూ తమ శక్తి మేరకు విధులు నిర్వహించి ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా కృషి చేస్తామన్నారు. గత ప్రభుత్వం ఉద్యోగులను రౌడీలు గూండాలు కంటే హీనంగా చూసిందన్నారు. అందుకే తగినమూల్యం చెల్లించుకోవాల్సివచ్చిందన్నారు . ఉద్యోగులు తమ హక్కుల కోసం నిరసన తెలిపిన క్రమంలో 1500 మందికి పైగా ఉద్యోగులపై నమోదైన అక్రమ కేసులను ఎత్తి వేసేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి కి శివా రెడ్డి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చౌదరి పురుషోత్తం నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వంలోని వివిధ విభాగాలలో విధులు నిర్వహిస్తున్న ఔట్సోర్సింగ్, కాంట్రాక్టు, ఆశా వర్కర్లు, అంగన్వాడి వంటి విభాగాల కార్మికులకు తమకంటే ముందుగానే జీతాల జమ చేయాలని ఇటీవల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ కు విజ్ఞప్తి చేయగా ఈ విషయంలో సానుకూలంగా స్పందించారన్నారు. తక్కువ వేతనంతో బాధ్యతలు నిర్వహిస్తున్న వీరికి ప్రాధాన్యత ఇవ్వటం ప్రభుత్వ ఉద్యోగులుగా తమ బాధ్యత అని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు రావలసిన బకాయిలు చెల్లించేందుకు కొంత సమయం తీసుకున్నప్పటికీ, అత్యవసరమైన వైద్య సేవల విషయంలో మాత్రం ప్రభుత్వం తక్షణం స్పందించి ఉద్యోగులకు అందించే వైద్య సేవలకు అంతరాయం కలగకుండా చూడాలని కోరారు. ఎన్టీఆర్ జిల్లా ఎన్జీవో సంఘ అధ్యక్షులు ఎ. విద్యాసాగర్ మాట్లాడుతూ నూతనంగా కొలువైన ప్రభుత్వం గత ప్రభుత్వంలో వివిధ విభాగాలలో జరిగిన అక్రమాలపై శ్వేత పత్రం విడుదల చేస్తున్న విధంగానే ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించాల్సిన సొమ్ములను గత ప్రభుత్వం ఎలా దుర్వినియోగం చేసిందో కూడా వివరించేలా శ్వేత పత్రం విడుదల చేయాలని కోరారు. 25 వేల కోట్లకు పైగా డి ఏ, పి ఆర్ సి బకాయిలు, జి. పి.ఎఫ్.ఏ.పి.జి.ఎల్.ఐ. సరెండర్ లీవ్ బకాయిలు ఉన్నాయని, వాటి వివరాలు అన్నిటిని ప్రభుత్వం ఒక వాస్తవిక పత్రం ద్వారా తెలియజేయాలని కోరారు. హెల్త్ కార్డులకు మేము కట్టిన డబ్బులు హాస్పిటల్ కి చెల్లించలేదని, అలాగే సిపిఎస్ ఉద్యోగులు జీవితంలో నుంచి రికవరీ చేసిన సొమ్ములు ప్రాన్ అకౌంట్ కి ఎంత కట్టారో ఎంత కట్టలేదో లెక్క కూడా తేలాలని తెలిపారు. గత ప్రభుత్వంలో ఉద్యోగులు ఎదుర్కొన్న ఎన్నో ఇబ్బందులతో పాటు, చాలా సందర్భాలలో గత ప్రభుత్వం ఉద్యోగులను బ్లాక్ మెయిల్ చేయటం అక్రమ కేసులు బనాయించడం వంటి వాటి మీద కూడా ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. నిరసన ప్రదర్శనల్లో పాల్గొనని ఉద్యోగులపై కూడా గత ప్రభుత్వం అక్రమ కేసులను బనాయించడం ఉద్యోగ సంఘాలుగా ఎన్నోసార్లు తమ ఆవేదనను తెలియజేసినప్పటికీ గత ప్రభుత్వం పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న రోజులన్నీ ఉద్యోగులకు శుభకరమైన రోజులేనని భావిస్తున్నామన్నారు.

# జర్నలిస్టులకు ట్రేడ్ యూనియన్ లపై అవగాహన అవసరం

- టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ
- మీడియా అకాడమీ ఆధ్వర్యంలో సమస్యలపై లోతైన అధ్యయనం జరుగుతోంది - త్వరలో ఆరోగ్య కార్డులు




**కూకట్ పల్లి, జులై 16 (వార్తాప్రభ):**విలేకరులు తమ వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవడమే కాకుండా, ట్రేడ్ యూనియన్ విధి విధానాలపై అవగాహన కల్పించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ సూచించారు. మంగళవారం నాడు యూనియన్ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా శాఖ మరియు కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ ల నేతృత్వంలో శేషాద్రి నగర్ కమ్యూనిటీ హాల్ లో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా యూనియన్ మేడ్చల్ మల్కాజిగిరి అధ్యక్షులు గడ్డమీది బాలరాజు అధ్యక్షతన జరిగిన సమావేశం లో టీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ లో గ్రేటర్ హైదరాబాద్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న బాధ్యులను జర్నలిస్టులు సత్కరించారు.రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన విరాహత్ అలీని గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడ్చల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. గడిచిన పదేళ్ల కాలంలో విలేకరుల సమస్యలు పరిష్కారానికి నోచుకోక అనేక ఇబ్బందుల పాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో జర్నలిస్టుల గొంతుకగా పోరాటం చేస్తున్న కె.శ్రీనివాస్ రెడ్డికి ప్రస్తుత ప్రభుత్వం తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ పదవిని అప్పగించడం ద్వారా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి మార్గం సుగమం చేసిందన్నారు. మీడియా అకాడమీ ఆధ్వర్యంలో మునుపెన్నడూ లేని విధంగా సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో విలేకరుల సమస్యలపై తరచుగా సమావేశాలు, చర్చలు జరుగుతున్నాయన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల జర్నలిస్టులు ఆరోగ్య పథకాన్ని కోల్పోవడంతో, సరైన వైద్య సదుపాయాలు అందక పలువురు విలేకరులు ప్రాణాలను కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రభుత్వం జర్నలిస్టుల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యతనిస్తూ త్వరలోనే హెల్త్ కార్డులను అందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అర్హుడైన ప్రతి విలేఖరికి అక్రిడిటేషన్ అందాల్సిన అవసరం ఉందని, అయితే మార్కెట్లో విచ్చలవిడిగా ఎవరికి పడితేవారికి అక్రిడిటేషన్లు దొరకడం విచారకరమన్నారు. నికార్సైన జర్నలిస్టులు మార్కెట్లో అంగడి సరుకుగా మారిన అక్రిడిటేషన్లను అడ్డుకోవాల్సిన అవసరం ఉందని విజ్ఞప్తి చేశారు. గతంలో ఓ సంఘం ప్రభుత్వం తమ జేబులో ఉందని చెప్పుకుంటూనే జర్నలిస్టులను మోసం చేసిందని ఆరోపించారు.

**టియుడబ్ల్యూజె నూతన కమిటీ కి సన్మానం** టీయూడబ్ల్యూజే నూతన రాష్ట్ర కమిటీ లో గ్రేట్ హైదరాబాద్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న జర్నలిస్టు నాయకులను ఈ సందర్భంగా సన్మానించారు. కోశాధికారిగా ఎన్నికైన మోతే వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, అయితే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేష్, గౌస్ మొయినుద్దీన్, అనిల్, చిన్న పత్రికల సంఘం రాష్ట్ర అధ్యక్షులు యూసుఫ్ బాబా, ప్రధాన కార్యదర్శి అశోక్, హెచ్ యు జే అధ్యక్షులు శిగ శంకర్ గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మల్లయ్య, మామిడాల రవీందర్ రెడ్డి, సలీం పాషా, తొట్ల పరమేష్, మల్లారెడ్డి, భాస్కర్ రెడ్డి లను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు అధ్యక్షత వహించిన సమావేశంలో జిల్లా కార్యదర్శి వెంకట్రాంరెడ్డి, కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ఎండి కరీం, రంజిత్, జిల్లా కార్యవర్గ సభ్యులు, కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్రంలో బి.సి.కార్పొరేషన్ ను పునరుద్ధరించండి

- సంవత్సరానికి 50 వేల కోట్ల నిధులను కేటాయించండి..
- 56 % శాతం ఉన్న బి.సి. జనాభాకు ఆర్థికాభివృద్ధి లో భాగస్వామ్యం చేయండి..
- ముఖ్యమంత్రి కి రాజ్యాంగ పరిరక్షణ సమితి (ఆర్.పి.ఎస్.) వ్యవస్థాపకులు పోతుల నాగరాజు విజ్ఞప్తి



**అనంతపురం, జూలై 16 (వార్తాప్రభ ప్రతినిధి)** రాష్ట్రంలో 56%శాతం ఉన్న బలహీన వర్గాలకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా ఆర్థిక అభివృద్ధి కి చర్యలు చేపట్టాలని వీటి కోసం బడ్జెట్లో 50 వేల కోట్ల నిధులను బీసీ కార్పొరేషన్ కు కేటాయింపు చేయాలని, 2 కోట్ల 80 లక్షల బలహీన వర్గాలకు చెందిన 139 కులాల తరపున రాష్ట్ర ముఖ్యమంత్రి కి రాజ్యాంగ పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు పోతుల నాగరాజు విజ్ఞప్తి చేశారు. ఎందుకంటే 56% శాతం ఉన్న బలహీన వర్గాలకు స్వతంత్రంగా ఎదగడానికి ఎలాంటి వనరులు లేవని, వీరికి భూములు లేవు ,పరిశ్రమలు లేవు,ఉపాధి రంగంలోకి వెళ్ళడానికి బ్యాంకు లు రుణాలు ఇవ్వడం లేదన్నారు. ఉన్నత చదువులు చదువు కొని ఉద్యోగాలు చేద్దామంటే ప్రభుత్వ ఉద్యోగాలు లేవనీ,ప్రైవేట్ కార్పొరేట్ ఉద్యోగాలకు సరిపడే విద్య ను ప్రభుత్వం అందచేయడం లేదన్నారు.,ప్రైవేటు కార్పెట్ చదువులు కొనే ఆర్థిక స్తోమత బలహీన వర్గాలకు లేదనీ,బలహీన వర్గాలకు చెందిన చేతి వృత్తిని, కుల వృత్తిని పాలకుల విధానాల పరంగా వాటికి ఆదరణ లేదన్నారు. ఇలా అనేక సమస్యలు బలహీన వర్గాలకు చెందిన ప్రజలు ఎదుర్కొంటున్న ఈ సందర్భంలో బీసీ కార్పొరేషన్ ద్వారా వృత్తి ని అభివృద్ధి చేసుకునేందుకు, పిల్లల పిల్లల ఉన్నత చదువులకు,యువత ఉపాధి కోసం చిన్న మధ్య తరగతి పరిశ్రమ లు ఏర్పాటు చేసుకోవడం కోసం, చిన్న సన్న కారు రైతు లకు పాడి పరిశ్రమ ను అభివృద్ధి కోసం రుణాలు ఇవ్వాలని నాగరాజు విజ్ఞప్తి చేశారు. వీటికి ఎలాంటి గ్యారెంటీ లేకుండా వారి ఆర్థిక పరిస్థితి ని పట్టి, చదువు ను బట్టి వడ్డీలేని రుణాలు ఇవ్వాలని ఈ విధానం ద్వారా బలహీన వర్గాలు ఆర్థిక అభివృద్ధి లో భాగస్వామ్యం అవుతారనే ఆశాబావాన్ని ఆయన వ్యక్తం చేశారు. దీని వలన రాష్ట్రంలో పేదరికాన్ని పోగొట్టే పరిస్థితి,56 % ప్రజలు అన్ని రకాలుగా అభివృద్ధి జరిగితే రాష్ట్రంలో కూడా అభివృద్ధి అనేది కేవలం కొద్ది కులాలకే కాకుండా అందర్నీ అభివృద్ధి లో భాగస్వామ్యం చేసే అవకాశం ముఖ్యమంత్రి గా మీకు దక్కుతుందన్నదని రాజ్యాంగ పరిరక్షణ సమితి ద్వారా విజ్ఞప్తి చేశారు. తమ విన్నపాన్ని పరిగణనలోకి తీసుకుని ఇప్పుడు ప్రవేశ పెట్టె బడ్జెట్లో 50 వేల కోట్ల నిధులను బీసీ కార్పొరేషన్ కేటాయించాలన్నారు.

## కార్మికునికి రావలసిన వేతనం ఇప్పించిన బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు రవిసింగ్...

**కుత్బుల్లాపూర్ జూలై 16 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ షాపూర్ నగర్ ఇండస్ట్రీ ఏరియా "నువోకో కార్పొరేషన్ లిమిటెడ్ రెడీ మిక్స్" డ్రైవర్ గా రుస్తం అన్సరి, డ్రైవర్ గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్నారు. కొన్ని అనివార్య కారణాలవల్ల డ్రైవర్ డ్యూటీ మానేశారు. రెడీమిక్స్ కాంటాక్ట్ శివారెడ్డి డ్రైవర్ కి



మే, జూన్ రెండు నెలల, వేత్తనం 40వేల రూపాయలు రావాల్సి ఉండగా డబ్బులు ఇవ్వకుండా, ఏదో రకంగా నిర్లక్ష్యం చేస్తూ డ్రైవర్ ని ఇబ్బంది పెడుతూ పంపించేవాడు, అతనికి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి డ్రైవర్ల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అతని గురించి తెలుసుకొని రవి సింగ్ ఆఫీస్ వద్దకు వెళ్లి డ్రైవర్ కి జరిగిన అన్యాయం చెప్పుకున్నారు, ఆ తర్వాత వెంటనే స్పందించిన, రవిసింగ్ హుటాహుటిన, నువోకో కార్పొరేషన్ లిమిటెడ్ కాంటాక్ట్ శివారెడ్డి దగ్గరికి వెళ్లి డ్రైవర్ కు రావలసిన వేతనం గురించి మాట్లాడి, డ్రైవర్ కి మే, జూన్ రెండు నెలల వేతనం 40 వేల రూపాయలు ఇప్పించారు. డ్రైవర్ రుస్తం అన్సరీ, మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి తాను, తన కుటుంబ సభ్యుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, ప్రేమ్, తదితరులు పాల్గొన్నారు.

**మహారాజశ్రీ కృష్ణా జిల్లా మచిలీపట్నం 1వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో**

**A. S.No. 63/2023**

Between :•

గుడిశేవ వినోద్ కుమార్ ...అప్పెలెంట్

మరియు

పూషాడపు జగన్మోహనరావు .. రెస్పాండెంట్

**S/o.** సత్యనారాయణ,

K.కొత్తపాలెం గ్రామం, మోపిదేవి మండలం, క్రిష్ణా జిల్లా.

పై నెంబరు అప్పీలులో రెస్పాండెంటు అయిన మీ హాజరు నిమిత్తం ది. 26-07-2024 నకు వాయిదా అయియున్నది. కావున సదరు వాయిదా రోజున ఉదయం గం. 10-30 ని.లకు మీరు స్వయంగా గానీ లేదా న్యాయవాది ద్వారా గానీ పై కోర్టు వారి యెదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల మీకు పరోక్షముగా తదుపరి గ్రంథములు జరిపించబడునని యిందుమూలంగా తెలియజేయటమైనది.

**వాయిదా తేది : 26-07-2024**

(శ్రీ కోర్టు వారి వుత్తర్వుల ప్రకారం)


**శ్రీపతి బాల సుబ్రహ్మణ్యం**

అప్పెలెంటు తరపున అడ్వకేట్

మచిలీపట్నం.

16-07-2024

## అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని ప్రారంభించిన కొలుకుల జగన్



**జగద్గిరిగుట్ట జూలై 16 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని మక్దూమ్ నగర్ లో అంగన్వాడి కార్యకర్తల ఆధ్వర్యంలో మంగళవారం అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు లక్ష్మణ్ విట్టల్ ముదిరాజ్ సత్తిరెడ్డి యూత్ అధ్యక్షులు విగ్నేష్ సంపత్ రెడ్డి, ఎస్ హెచ్ జి లీడర్ జి. వరమ్మ, ఎస్ హెచ్ జి మెంబర్ మల్లికాంబ అంగన్వాడి సూపర్వైజర్ శ్రీదేవి, అంగన్వాడి టీచర్స్ భాగ్యలక్ష్మి, రేణుక, సత్యలక్ష్మి ,శ్యామల,ఉమారాణి సంతోషి, ప్లాన్ ఇండియా వాలంటర్ కల్పన, ఆశ వర్కర్లు స్వప్న, లక్ష్మి, కిషోర బాలికలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ముదిరాజులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

- రాష్ట్ర ఉపాధ్యక్షులు గౌడుగు శ్రీనివాస్ ముదిరాజ్



**తొర్రూర్ జులై 16 (వార్తా ప్రభ)** ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గౌడుగు శ్రీనివాస్ అన్నారు. మంగళవారం తొర్రూర్ మండల కేంద్రంలో సంఘం మండల అధ్యక్షుడు కొత్తూరు రమేష్ అధ్యక్షతన జరిగిన ర్యాలీలో శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ. రాష్ట్రంలో అన్ని కులాల కన్నా అధిక శాంతం కలిగిన ముదిరాజులు రాజకీయంగా, విద్యాపరంగా, ఆర్థికంగా ఎదుగు దళ లేక ఇతరుల క్రింద పనిచేస్తూ బ్రతుకుతున్నారని తెలిపారు. గత కొన్నేళ్ళుగా పార్టీలు ఎన్నికలవేళ మాయ మాటలు చెప్పి మోసం చేస్తున్నాయి అన్నారు. రేవంత రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ న్యాయం చేస్తుందని నమ్మి మా ముదిరాజుల వర్గానికి సంబంధించిన అందరమూ ఓట్లు వేయడం జరిగిందని ఎన్నికల వేళ రేవంత రెడ్డి ముదిరాజులను బి. సి. డి నుండి బి. సి. ఏ., లోకి మార్చేందుకు సుప్రీం కోర్ట్ లో పెద్ద లాయర్లను పెట్టీ న్యాయం చేస్తానని, అతిపెద్ద సంఖ్యలో ఉన్న ముదిరాజులు చేపలు పట్టడం, ప్రకృతి పరంగా దొరికే పండ్లను అమ్ముకొని బ్రతుకుతున్న దుర్భర జీవితాన్ని గడుపుతున్నారని వారిని ఆర్థికంగా ధనవంతులుగా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తానని, ఎన్నో హామీలను ఇచ్చి ఇన్ని నెలలు గడుస్తున్నా ఇంతవరకు ఏ ఇక్కటి అమలుకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మాకు ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను వెంటనే అమలు జరుపలని కోరుతూన్నా మని అన్నారు. అభయ హస్తంలో పేర్కొన్న హామీ ప్రకారం జీవో 15వ తేదీ 19 2 2009 ముదిరాజ్ /ముత్త రాశి/ తేనుగోళు బీసీ డీ నుండి బీసీ ఏ పునరుద్ధరణ చేసి తక్షణమే దానిని బిసిఏ లో మార్చడం జరగాలని సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం SLC 11 10 2022 ఈ సమస్యలను రాష్ట్ర బీసీ కమిషనర్ ద్వారా పరిష్కరించడానికి ఆదేశాలు జారీ చేసినందున తెలంగాణ బీసీ కమిషన్కు తగిన ఆదేశాలు జారీ చేసి,పై హామీని అమలు చేయవలసిందిగా వారు కోరారు. ముదిరాజుల అభివృద్ధి కోసం, ముదిరాజ్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ను ఏర్పాటు చేస్తూ ప్రకటించినందున ధన్యవాదాలు తెలిపారు. దానికి మా సంఖ్యాపరంగా కూడా ఆలోచించి ప్రతి సంవత్సరానికి రూపాయలు వెయ్యి కోట్ల నిధులు కేటాయించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. GO. Ms. No. 98/1964, 22 1 1964 రిక్రూట్మెంట్ GO. Ms. No. 6 జీవోల ప్రకారము చెరువు, కుంటల మత్స్య సంపదపై ముదిరాజుల తెనుగు, ముత్తరాజుల, బెస్త, గంగపుత్ర, గూండ్ల కులాలకు మాత్రమే హక్కులు ఉండే విధముగా చట్టపరమైన ఆదేశాలు జారీ చేయవలసిందిగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అల్వాల సోమయ్య ముదిరాజ్, మహబూబాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ గుండా వెంకన్న ముదిరాజ్, కేసముద్రం మండల అధ్యక్షులు లింగాల పిచ్చయ్య ముదిరాజ్, పాల్గొన్నారు.

# గల్ఫ్ వర్కర్స్ సంరక్షణపై దృష్టి సారించిన జిల్లా కలెక్టర్ నాగరాణి

- రిజిస్టర్ ఏజెన్సీల ద్వారా మాత్రమే గల్ఫ్ కి వెళ్ళేలా చర్యలు
- ఉపాధి పొందేందుకు వెళ్లే మహిళలకు ప్రత్యేక శిక్షణకు కార్యాచరణ
- మహిళలు మోసపోకూడదన్న లక్ష్యంతో జిల్లా కలెక్టర్ ముందడుగు



**భీమవరం జులై 16 (వార్తా ప్రభ ప్రతినిధి)** గల్ఫ్ వలస కారణంగా ఏ మహిళ మోసపోకూడదనే లక్ష్యంతో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ప్రత్యేక కార్యచరణతో రంగంలోకి దిగారు. గల్ఫ్ దేశానికి ఉపాధి కోసం వెళ్లి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న మహిళా వర్కర్ల ఆవేదనను ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా తెలుసుకున్న కలెక్టర్ నివారణ చర్యలపై దృష్టి సారించారు. ఆక్రమంలో మంగళవారం పశ్చిమగోదావరి జిల్లా భీమవరం కలెక్టర్ చాంబర్లో ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ ప్రతినిధులు, సంబంధిత అధికారులతో గల్ఫ్ సురక్షిత వలసలపై సమీక్షించారు. మహిళలు ఏజెన్సీల ద్వారా మోసపోకుండా, నైపుణ్యాన్ని పెంపొందించే శిక్షణతో పాటు సురక్షితమైన మార్గం ద్వారా గల్ఫ్ కు పంపేందుకు తగిన కార్యాచరణ అమలకు చర్యలు తీసుకోనున్నామని ఈ సందర్భంగా నాగరాణి వివరించారు. ఉపాధి కోసం విదేశాలకు ఎలా వెళ్లాలి, ఇందుకు అవసరమైన ధ్రువపత్రాలు ఏం కావాలి, ఏజెన్సీ సురక్షితమైనదా కాదా, తొలుత ఎవరిని సంప్రదించాలి, శిక్షణ ఎలా పొందాలి తదితర విషయాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. దీనిలో భాగంగా జిల్లా స్థాయిలో తొలుత "గల్ఫ్ వర్కర్స్ సహాయ కేంద్రం" ప్రారంభించనున్నట్లు వివరించారు. కేంద్ర నిర్వహణ విధి విధానాలపై డి ఆర్ డి ఏ, పోలీస్, ఐ సి డి ఎస్, కార్మిక శాఖల సిబ్బందితో టీమ్ ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఆగస్టు ఆరవ తేదీన గుర్తింపు పొందిన, పొందని ఏజెన్సీలతో వర్క్ షాప్ నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. తొలుత గల్ఫ్ కు వెళ్లే మహిళలను గుర్తించి, వర్క్ షాప్ నందు వారికి పూర్తి అవగాహన కలిగిస్తామన్నారు. అనంతరం వారికి వంటలో నిపుణత, భాష, బేబీ కేరింగ్, హౌస్ కీపింగ్ తదితర అంశాలపై పూర్తి శిక్షణను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. అయితే జిల్లాలో ఉపాధి మార్గాలు మెండుగా ఉన్నాయని మహిళలు వాటిని సద్విని చేసుకోవాలని నాగరాణి కోరారు. కుటుంబ సభ్యులకు దూరమై సుధూర ప్రాంతాలకు వెళ్లేవారు జిల్లాలో ఉపాధి మార్గాలను తెలుసుకోవాలన్నారు. జూమ్ ద్వారా పాల్గొన్న ఐఎల్ఓ ప్రతినిధి నెహ్వా అద్వానీ, ఇంటర్నేషనల్ నాన్ రెసిడెంట్స్ తెలుగు ఆర్గనైజేషన్ సీఈవో హేమ గల్ఫ్ కు వెళ్లే మహిళ వర్కర్ల భద్రత, సురక్షిత ప్రయాణం పై సూచనలు చేసారు. పశ్చిమ గోదావరి జిల్లాలో చేపట్టిన ఈ బృహత్తర కార్యక్రమానికి తమ వంతు సహకారం అందిస్తామన్నారు. ఈ సమావేశంలో ఓవర్సీస్ మ్యాన్ పవర్ జీఎం బి.ఆర్ క్రాంతి కుమారి, హెచ్ ఆర్ మేనేజర్ బి.సతీష్ బాబు, డిఆర్డిఏ పిడి ఎమ్మెస్ఎస్ వేణుగోపాల్, జిల్లా కార్మిక శాఖ అధికారి ఆకన లక్ష్మి, ఐసిడిఎస్ పిడి బి.సుజాత రాణి, జిల్లా నైపుణ్య శిక్షణ అభివృద్ధి అధికారి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చిట్టి చేతులు చేసిన అద్భుతాలు!!!



**మచిలీపట్నం జులై 16 (వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం మంగళవారం 9వ డివిజన్ లోని సెయింట్ ఫ్రాన్సిస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో క్రాఫ్ట్ డ్రాయింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకటో తరగతి నుంచి 10వ తరగతి వరకు పాఠశాల విద్యార్థులు వివిధ రకాల క్రాఫ్ట్ డ్రాయింగ్ ఎగ్జిబిషన్ ప్రదర్శించారు. ఈ క్రాఫ్ట్ డ్రాయింగ్ ఎగ్జిబిషన్లో విద్యార్థుల ప్రదర్శన చూపరులను ఆకట్టుకుంది. చిట్టి చేతులు చేసిన అద్భుతాలను పలువురు అధ్యాపకులు ప్రశంసించారు. సెయింట్ ఫ్రాన్సిస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల యాజమాన్యం చదువు, క్రమశిక్షణతో పాటు విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను ప్రోత్సహిస్తుంది. ఈ క్రాఫ్ట్ డ్రాయింగ్ ఎగ్జిబిషన్ కార్యక్రమంలో సెయింట్ ఫ్రాన్సిస్ పాఠశాల కరస్పాండెంట్ జోజి బాబు, వల్లి బాబు ,ప్రధానోపాధ్యాయురాలు శిబిల్, ఉపాధ్యాయులు బి ప్రిసిల్ల,పావని విద్యార్థులు బత్తుల లౌక్య శ్రీ , లేఖన కుశ్వంత్ ,ధ్రువ ,ధన్య సుహాంత్, కృషిక, పర్హత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇబ్బంది లేకుండా వరద కాలువ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

## - శాసనసభ్యులు అరికెపూడి గాంధీ ఆదేశం



**శేరిలింగంపల్లి,జూలై 16 (వార్తాప్రభ):** చందానగర్ డివిజన్ పరిధిలోని ప్రధాన రహదారి పై అను ఫర్నిచర్ షో రూమ్ వద్ద గల వరద నీటి కాల్వ నిర్మాణం పనులను ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా త్వరితగతిన వరద నీటి కాల్వ నిర్మాణం పనులు పూర్తి చేయాలని,వర్షాకాలంను దృష్టిలో పెట్టుకొని పనులు వేగవంతం చేయాలని,వరద నీటి కాల్వ నిర్మాణం పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని,నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని,అవసరమగు చర్యలు,జాగ్రత్తలు తీసుకోవాలని,పనులలో జాప్యం లేకుండా పనులు పూర్తి చేయాలని,త్వరలొనే అందుబాటులో కి తీసుకురావాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ అశోక్ గౌడ్,మాజీ కౌన్సిలర్ లక్ష్మీ నారాయణ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్,లక్ష్మీనారాయణ, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.



# "బడిబాట" బంగారు భవిష్యత్తుకు కోట!!

- చదువు ద్వారానే చరిత్రాత్మక విజయాలు
- కాంగ్రెస్ ద్వారానే సంక్షేమం, అభివృద్ధి సాధ్యం
- బాల రాజ్ కుమార్, 42వ డివిజన్ కార్పొరేటర్

**పెద్దపల్లి/ గోదావరిఖని: జూలై 16 (వార్తాప్రభ ప్రతినిధి)** "బడిబాట" చిన్నారుల బంగారు భవిష్యత్తుకు కోట అని అభిప్రాయపడ్డారు రామగుండం నగర పాలక సంస్థ 42వ డివిజన్ కార్పొరేటర్ బాల రాజ్ కుమార్. ఈ మేరకు మంగళవారం డివిజన్ పరిధిలో అమ్మ మాట అంగన్వాడి బాట అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..... చదువు ద్వారానే చరిత్రాత్మక విజయాలు సాధించవచ్చు అని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న బాలామృతం, పాలు, గుడ్లు, ఇతర పోషక పదార్థాలు చక్కగా వినియోగించుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ద్వారానే సంక్షేమం, అభివృద్ధి సాధ్యం అవుతుంది అని అన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఉమారాణి, వాణి, ఆయాలు రాధ, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# అదృశ్యమైన ముచ్చుమర్రి మైనర్ బాలిక """వాసంతి"""ఆచూకీ కనిపెట్టాలి.

## -జేఏసీ నాయకులు



**ఎమ్మిగనూరు, జులై 16 (వార్తా ప్రభ ప్రతినిధి)** మనలో మానవత్వం ఉందా..? ఉంటే..ఆ చిన్నారి తల్లిదండ్రులకు కలిగిన కడుపు కోత బాధనుండి వారికి మనోధైర్యం కల్పించటకై.. ఎమ్మిగనూరు లో మానవత్వం కలిగిన మానవతావాదులుగా సంఘీభావం తెలుపుటకై ఒక్క అడుగేద్దామని జె. ఏ. సి. విజ్ఞప్తి చేసింది. ఈనెల 7వ తేదీన నంద్యాల జిల్లా పగిద్యాల మండలం ముచ్చుమర్రి గ్రామానికి చెందిన మైనర్ బాలిక వాసంతిని అత్యాచారం చేసి, హత్య చేసినట్లు చెబుతున్న నిందితులను శిక్షించాలని, కనీసం అత్యాచారం జరిగి ఆ మృగాల చేతిలో వాసంతి చనిపోయి ఉంటే ఆ బాలిక మృతదేహాన్నైనా కనిపెట్టి ఆ తల్లిదండ్రులకు అప్పగించి ఓదార్పు కలిగించాలని వారు విజ్ఞప్తి చేశారు. మానవత్వానికి మచ్చ తెచ్చే ఇలాంటి సంఘటనలు ఎప్పుడూ,ఎవ్వరికి ఎక్కడ కూడా పునరావృతం కాకుండా ప్రభుత్వం వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ.. ఎమ్మిగనూరు ""మానవతావాదుల జె. ఏ. సి."" ఆధ్వర్యంలో జులై శుక్రవారం ఉదయం 10 గంటలకు మన ఎమ్మిగనూరు పట్టణంలోని మున్సిపల్ ఆఫీస్ దగ్గర నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు సంఘీభావ శాంతి ర్యాలీ ఉంటుంది. ఈరోజు వాసంతి.. రేపు మన పిల్లలు కావచ్చు. కావున మానవ మృగాల చేతిలో బలైయినదని తెలుస్తున్న ఆ పసిమొగ్గ వాసంతికి సంఘీభావంగా అన్ని ప్రజా సంఘాలు, జర్నలిస్టు సంఘాలు, విద్యార్థి, యువజన సంఘాలు, కుల సంఘాలు మరియు సేవా సంఘాలు స్వచ్ఛందంగా పాల్గొని ర్యాలీని విజయవంతం చేసి మానవత్వాన్ని వెలుగెత్తి చాటుదామని జె ఏ సి నాయకులు షబ్బీర్, రజాక్,నరసప్ప, రంగన్న, పుండుకూర రంగన్న,యాపిలయ్య లు పిలుపునిచ్చారు.

# రవీంద్ర భారతి పాఠశాల ఇన్వెస్టిచర్ వేడుకలు!!!



**మచిలీపట్నం జులై 16 (వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం మంగళవారం స్థానిక పదవ డివిజన్ సుకర్లాబాద్ నెల్లూరు రవీంద్ర భారతి పాఠశాలలో ఇన్వెస్టిచర్ వేడుకలు నిర్వహించారు. ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు నాయకత్వ లక్షణాలు పెంపొందించడం కోసం క్లాస్ లీడర్లు, స్కూల్ ఎస్పీయల్ లను స్వయంగా పాఠశాల విద్యార్థులు ఎంపిక చేసుకున్నారు. ఈ కార్యక్రమం ముఖ్య అతిథిగా నెల్లూరు రవీంద్ర భారతి పాఠశాలల జోనల్ హెడ్ శివ రెడ్డి పాల్గొని విద్యార్థులకు బ్యాడ్జీలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో, శ్రీకాంత్ ,నెల్లూరు రవీంద్ర భారతి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సీతామహాలక్ష్మి, ఉపాధ్యాయులు హేమ ,విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజారోగ్యం పరిరక్షణే లక్ష్యంగా కొనసాగుతున్న ఆక్రమణల తొలగింపు

**ఇబ్రహీంపట్నం, జూలై 16 (వార్తా ప్రభ ప్రతినిధి):** - కొండపల్లి పట్టణ పరిధిలో ఆక్రమణల తొలగింపు కార్యక్రమం కొనసాగుతోంది. కొద్ది రోజుల క్రితం ఇబ్రహీంపట్నం ఎన్టీటీపీఎస్ రోడ్డులోని ఖాజీమాన్యంలో, ఫెర్రీ డౌన్ లో డ్రెయినేజీలపై ఆక్రమణలను జేసీబీలతో తొలగించారు. మంగళవారం రింగ్ సెంటర్ లోని పవిత్ర సంగమం రోడ్డులో దుకాణాలను, సర్వీస్ (సినిమా హాల్) రోడ్డులో



ఆక్రమణల తొలగింపును మంగళవారం ప్రారంభించారు. డ్రెయినేజీల పూడికతీతకు ఆక్రమణలు ఆటంకంగా మారాయి. ఆక్రమణల వల్ల ఎన్నోఏళ్ల నుంచి డ్రెయిన్లు పూడిక తీయకుండా వదిలేయడంతో దుర్గంధం వ్యాపించి రోగాలకు కారణమవుతోంది. మున్సిపల్ అధికారులు స్పందించి డ్రెయిన్లపై ఆక్రమణలు తొలగించడంతో మురుగునీటి పారుదలకు ఆటంకం లేకుండా ఉంటుంది. ఫెర్రీ డౌన్ లో ఇరుకుగా ఉన్న రహదారికి ఇరువైపులా, రోడ్డు మధ్యలో ఆక్రమణలను తొలగించడంతో రహదారి విశాలంగా మారింది. సినిమా థియేటర్ పక్కన శిథిలావస్థకు చేరిన దివ్య కాంప్లెక్స్ ను టౌన్ ప్లానింగ్ అధికారి ప్రసాద్ పరిశీలించారు. యజమానులకు నోటీసులు జారీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కాంప్లెక్స్ నుంచి మలమూత్రాల పైపులైన్ ను ప్రధాన డ్రెయిన్ లో కలపడంతో కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్ వాడి స్కూల్లో మీ పిల్లలను చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు పునాదులు వేయండి.

## అమ్మ మాట - అంగన్ వాడి బాట,



**జవహర్ నగర్,జూలై,16:(వార్తా ప్రభ)**అంగన్ వాడీ లో పిల్లల పేర్లు నమోదు చేసి వారి బంగారు భవితకు పునాది వేయాలని ఐసీడీఎస్ సూపర్ వైజర్ ధనలక్ష్మి అన్నారు. మంగళవారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్ అంగన్ వాడీ పాఠశాలలో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అమ్మమాట అంగన్వాడీ బాట కార్యక్రమం పిల్లలతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ నెల 15వ తేదీ నుంచి 20వ తేదీ వరకు మూడేండ్ల నుంచి ఆరేండ్లు లోపు పిల్లలు పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. మీ పిల్లలను అంగన్వాడీలో చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు పునాదులు వేయండని నినాదాలు చేశారు. పిల్లలు, వారి తల్లిదండ్రులతో కలిసి ఫ్లగ్ కార్డులతో కాలనీలలో ర్యాలీ నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ స్కూల్ టీచర్స్ మునిష , ప్రథమ్ టీం మెంబెర్స్ పిల్లలు, మరియు వారి తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

# రోడ్డు వెడల్పు స్థలాన్ని పరిశీలించిన కార్పొరేటర్ కొలుకుల జగన్



**జగద్గిరిగుట్ట జూలై 16 (వార్తాప్రభ)** : జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని అవుట్ పోస్ట్ సర్కిల్ నందు దాదాపు 48 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టబోయే రోడ్డు వెడల్పు పనులను మంగళవారం డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి తో కలసి.కార్పొరేటర్ కొలుకుల జగన్ పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగద్గిరిగుట్ట అవుట్ పోస్ట్ సర్కిల్ నందు ట్రాఫిక్ జామ్ వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు కనుక. రోడ్డు వెడల్పు డివైడర్ వెయ్యాలని అధికారులకు సూచించారు. డివిజన్ అభివృద్ధి కోసం తాను శాయశక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మౌలిక వసతుల కల్పన కోసం అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట డివిజన్ ఏ ఈ. తిరుపతి. ఏ ఈ. ఎలక్ట్రికల్. రాధాకృష్ణారెడ్డి. గజేంద్ర బాబు. రవికుమార్. మల్లేష్ గౌడ్.వేణు యాదవ్. గిరిబాబు. పాపిరెడ్డి. సత్తిరెడ్డి. సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్ ఎ సి ఎస్ తొర్రూర్ డివిజన నూతన కమిటీ ఎన్నిక

## -ఎఫ్ ఏ సి ఎస్ జిల్లా అధ్యక్షుడు ఇజ్రాయిల్

**తొర్రూరు జులై 16(వార్తా ప్రభ)** డివిజన్ పరిధిలో ఎఫ్ఎసిఎస్ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీ జిల్లా అధ్యక్షులు జి. ఇజ్రాయిల్ కార్యదర్శి సీహెచ్ విక్టర్ పాల్ అధ్యక్షతన నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మంగళవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలో సంఘాన్ని దినదినం అభివృద్ధి చేస్తూ ఏసుక్రీస్తు సువార్తను అన్ని గ్రామాల్లోకి తీసుకు వెళ్లే విధంగా కృషి చేయాలన్నారు. ప్రజలను పాప విముక్తి చేయుటకు ప్రత్యేక ప్రార్థనలు



చేస్తూ సువార్తను ప్రకటింప చేయాలన్నారు. అనంతరం నూతన డివిజన్ కమిటీ అధ్యక్షునిగా ధర్మారపు.డేవిడ్, ఉపాధ్యక్షుడిగా బి ప్రభుదాస్, సెక్రెటరీగా జి. డేవిడ్ రాజ్, జాయింట్ సెక్రటరీగా జె ప్రవీణ్ నాయక్, ట్రెజరరిగా డి. యుగేందర్, ముఖ్య సలహాదారులుగా ఇ. యాకూబ్, రాజేష్, సలహాదారులుగా వి.తిమోతి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా జి. ఏలియా, మోషే లు గా పలు మండలాల కోఆర్డినేటర్లు తొర్రూర్ మండలం కెవి.పీటర్, పెద్ద వంగర మండలం, సాల్మన్, చిన్న గూడూరు మండలం జి. అశోక్ పాల్, నరసింహుల పేట మండలం ఏ.మోషే, దంతాలపల్లి మండలం పి. యాకోబు, నెల్లికుదురు మండలం నోవహావు. మరిపెడ మండలం దీని నతనిమొను ఎంపిక చేయడం జరిగింది.

# నిర్లక్ష్యానికి తావు లేకుండా పాడి రైతులకు.. సంచార పశు ఆరోగ్య వాహన సేవలు అందించాలి - ఎమ్మెల్యే రాము

## పురపాల సంఘ ప్రాంగణంలోని సంచార పశు ఆరోగ్య సేవ వాహనాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము..



**గుడివాడ : జులై 16 (వార్తా ప్రభ ప్రతినిధి)**పాడి రైతుల అభ్యున్నతికి సీఎం చంద్రబాబు నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ క్రమంలో మారుమూల గ్రామాలకు సైతం సంచార పశు ఆరోగ్య సేవా వైద్య సేవలను అందించాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. మంగళవారం ఉదయం స్థానిక పురపాల సంఘ ప్రాంగణంలోని సంచార పశు ఆరోగ్య సేవ వాహనాన్ని ఎమ్మెల్యే రాము పరిశీలించారు. ఈ క్రమంలో వాహనంలో ఉన్న ప్రత్యేకతలను పశుసంవర్ధక శాఖ వైద్యులు వివరించారు. గుడివాడ లో ఉండాల్సిన.. సంచార పశు ఆరోగ్య సేవ వాహనం – 2ను నందివాడ మండలంలో స్టార్టింగ్ పాయింట్ ఏర్పాటు చేస్తున్నారని అధికారులు ఎమ్మెల్యే రాము తెలిపారు. ప్రాధాన్యత దృష్ట్యా ఒక వాహనాన్ని గుడ్లవల్లేరు మండలంలో స్టార్టింగ్ పాయింట్ ఏర్పాటు చేశామని అధికారులు చెప్పారు. నందివాడ మండలంలో పాయింట్ ఏర్పాటు చేస్తే అనేకమంది రైతు పాడి రైతులకు వైద్య సేవలను సకాలంలో అందించలేమన్న అధికారులు స్పష్టం చేశారు. గుడివాడలో వాహన స్టార్టింగ్ పాయింట్ ఏర్పాటు చేస్తే.. నందివాడ మండలంతో పాటుగా, గుడివాడ మరియు రూరల్ ప్రాంత పాడి రైతులకు కూడా అందుబాటులో ఉ ంటుందన్న వైద్యుల వినతితో పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ డాక్టర్ అమరేంద్ర కుమార్ తో ఎమ్మెల్యే రాము ఫోన్లో మాట్లాడారు. దీంతో గుడివాడలో స్టార్టింగ్ పాయింట్ కు డైరెక్టర్ అంగీకరించినారు. నిర్లక్ష్యానికి తావు లేకుండా పాడి రైతులకు సంచార పశు ఆరోగ్య వాహన సేవలు అందించాలని అధికారులకు ఎమ్మెల్యే రాము ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, పశుసంవర్ధక శాఖ ఏడి నరసింహారావు, పశుసంవర్ధక శాఖ వైద్యులు డాక్టర్ హెచ్ జయంత్, డాక్టర్ లత శ్రీ, మున్సిపల్ కమిషనర్ సుబ్రహ్మణ్యం మరియు పలువురు పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చల్లపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో 50 పడకలు ఉండేలా కృషి చేస్తా - ఎంఎల్ఏ మండలి బుద్ధప్రసాద్



**చల్లపల్లి: అవనిగడ్డ: జులై 16(వార్తాప్రభ ప్రతినిధి)**చల్లపల్లిలోని కమ్యూనిటీ ప్రభుత్వ ఆసుపత్రిని యాభై పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దుతామని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం ఆయన ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని అన్ని విభాగాలు, ఇంకా వినియోగంలోకి రాని పై అంతస్తు పరిశీలించారు. బాలింతలు, గర్భిణీలు, రోగులను పలుకరించి వారికి అందిస్తున్న చికిత్స ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఇంచార్జి సూపరింటెండెట్ డాక్టర్ శ్రీరంగం శ్రీనివాసరావు, డాక్టర్ మహేష్ లతో సమావేశమై ఆసుపత్రి అవసరాలపై చర్చించారు. ఆసుపత్రిని 50 పడకల ఆసుపత్రిగా ప్రమోట్ చేసేందుకు అణువుగా ప్రతిపాదనలు రూపొందించాలని సూచించారు. అనంతరం మీడియాతో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆసుపత్రిలో ఉన్న భవనాల సామర్ధ్యమునకు తగిన సంఖ్యలో వైద్యులను, సిబ్బందిని నియమించేలా కృషి చేసి ఆసుపత్రిని మరింత వృద్ధిలోకి తెస్తామన్నారు. ప్రస్తుతం వ్యవసాయ సీజన్ ప్రారంభం అవుతున్న నేపథ్యంలో ఈ ఆసుపత్రిలో పాముకాటు ఇంజక్షన్లు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉన్నాయన్నారు. రైతులు, వ్యవసాయ కార్మికులు తమ పనుల సమయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. పాముకాటుకు ఎవరైనా గురైతే వెంటనే ఆసుపత్రికి చేర్చి చికిత్స అందించాలని సూచించారు. గ్రామాల్లో ప్రజలు అతిసార బారిన పడకుండా కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలన్నారు. ఒకవేళ ఎవరైనా అతిసార లక్షణాలతో బాధపడుతూ ఉంటే ప్రభుత్వ ఆసుపత్రుల్లో, ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల్లో మెరుగైన చికిత్స అందుబాటులో ఉందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అతిసార ప్రబలకుండా ఆర్.డబ్ల్యూ.ఎస్, పంచాయతీ, వైద్య ఆరోగ్య శాఖల ద్వారా తగిన కృషి చేస్తున్నట్లు తెలిపారు.

# ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్టు



**కూకట్ పల్లి, జులై 16 (వార్తాప్రభ):**వివేకానంద నగర్, కూకట్ పల్లి లో నివసించే మార్పల్లి కిరణ్ రాయ్ అనే వ్యక్తి చెడు వ్యసనాలకు బానిస అయి, అతని అవసరాల కోసం డబ్బులు సరిపోక కూకట్ పల్లి చుట్టుపక్కల కాలనీలలో ఇళ్ల ముందు, మెట్రో స్టేషన్ పార్కింగ్ లలో పార్క్ చేసే వాహనాలను దొంగతనం చేసేవాడు.మంగళవారం కూకట్ పల్లి క్రైమ్ టీం ఏరియాలో తిరుగుతుండగా ఇట్టి వ్యక్తి భాగ్యనగర్ ఏరియా లో ఎఫ్.జెడ్ బండి మీద నెంబర్ ప్లేట్ లేకుండా అనుమానాస్పదంగా తిరుగుతుండగా, అతన్ని ఆపి బండి డాక్యుమెంట్స్ చెక్ చేయగా ఏటువంటి డాక్యుమెంట్స్ చూపించ లేదు. తరవాత ఎంక్వైరీ లో అది దొంగతనం చేయబడిన బండి అని తెలిసింది. విచారణ లో భాగంగా అతన్ని పోలీసు స్టేషన్ కి తీసుకొని వచ్చి ఎంక్వైరీ చేయగా అతన్ని దగ్గర నుంచి వేరు.. వేరు పోలీస్ స్టేషన్ లలో నమోదు చేయబడిన కేసులకి సంబంధించిన 10 బండ్లు రికవరీ చేయడం జరిగింది.ఇతని మీద ఇంతకు ముందు దొంగతనాల కేసు లు కలవు. ఇతను ఇంతకు ముందు కూడా కూకట్ పల్లి పిఎస్ నుంచి రిమాండ్ చేయబడి గత నెల రోజుల క్రితం విడుదల అయినాడు.

# మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి పై అక్రమ కేసులు కక్షపూరితమే-సర్నాల

## తల్లికి వందనం పథకం విధి విధానాలు ప్రకటించండి



**మైలవరం జులై 16 (వార్తా ప్రభ)** :మాజీ ముఖ్యమంత్రి వై యస్ జగన్మోహన్ రెడ్డి పై కక్షపూరితంగానే అక్రమ కేసులు బనాయించారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైలవరం నియోజకవర్గ ఇంచార్జ్ సర్నాల తిరుపతి రావు అన్నారు.మైలవరం వైసీపీ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం ఆ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా సర్నాల తిరుపతిరావు మాట్లాడుతూ ఎమ్మెల్యే రఘురామ కృష్ణ రాజు కావాల నే మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి పై అక్రమ కేసులు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తెలుగుదేశం పార్టీ అధినాయకత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడం అంటూనే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయి స్తున్నారని ఆరోపించారు. అందుకు నిదర్శనమే వైయస్ జగన్మోహన్ రెడ్డి పై అక్రమ కేసు పెట్టడం అన్నారు.టీడీపీ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరించ డం సరికాదన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి జగన్మోహన్ రెడ్డి పై పెట్టిన అక్రమ కేసులను ఉపసంహరిం చుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ఎన్ డి ఏ ఎన్నికల మేనిఫెస్టో లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తల్లికి వందనం పథకం ద్వారా కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుకుంటున్నారో వారందరికీ పథకం వర్తింప చేస్తామని హామీ ఇచ్చార ని, అయితే పాఠశాలలు పునః ప్రారంభ మై రోజులు గడుస్తున్నప్పటికీ నేటి వరకు తల్లికి వందనం పథకం పై విధి విధానాలు ప్రకటించలేదన్నారు. ఇప్పటికే తల్లిదండ్రులు ఈ పథకం కోసం ఎదురుచూస్తున్నారని సర్నాల తిరుపతి రావు అన్నారు.మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుకుంటున్నారో అంతమంది పిల్లలకు తల్లికి వందనం పథకం వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు గర్నెపూడి వెంకటరావు, అప్పిడి సత్యనారాయణ రెడ్డి,పామర్తి శ్రీనివాసరావు,గ్రామ సర్పంచ్ గరికపాటి మంజు భార్గవి, ఇస్లావతు స్వామి, మిక్కిలి శరభయ్య, వేములకొండ సాంబశివరావు,తదితరులు పాల్గొన్నారు.

# కొడాలి నాని, అనుచరుల కబ్జాల నుంచి విముక్తి కల్పిస్తున్నాం- ఎమ్మెల్యే రాము

## కూటమి ప్రభుత్వం రాగానే శరత్ టాకీస్ ను స్వాధీనం చేసుకన్న యాజమాన్యం.. థియేటర్ లో టీ పార్టీకి హాజరైన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, టిడిపి నేతలు..

**గుడివాడ: జులై 16 (వార్తా ప్రభ ప్రతినిధి)** మంగళవారం స్థానిక శరత్ థియేటర్లో ఏర్పాటు చేసిన తేనీటి



విందుకు స్థానిక ఎమ్మెల్యే వెనిగండ్ల రాము హాజరయ్యారు. మాజీ ఎమ్మెల్యే కొడాలి నాని పట్టణంలోని శరత్ థియేటర్ ను ఆక్రమించుకుని గత ఐదేళ్లుగా వైకాపా కార్యాలయం ఏర్పాటు చేశారు. కూటమి ప్రభుత్వం రాగానే శరత్ టాకీస్ ను యాజమాన్యం స్వాధీనం చేసుకుంది. యాజమాన్యంలో ఒకరైన మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే, తెదేపా నేతలు తేనీటి విందుకు హాజరయ్యారు. థియేటర్లో వైకాపా ఫ్లెక్సీలు, కొడాలి నాని ఫొటోలను యాజమాన్యం తొలగించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ.. తమకు జరిగిన అన్యాయంపై థియేటర్ హక్కుదారులు తనను కలిసినట్లు చెప్పారు. గుడివాడలో ఇన్నాళ్లూ అరాచకానికి అడ్డాగా వైకాపా కార్యాలయం నిలిచిందన్నారు. "ఇక్కడకు రావాలంటే ప్రజలు భయపడే పరిస్థితి ఉండేది. చివరకు ముగ్గురు హక్కుదారులు థియేటర్ కు వస్తే బెదిరింపులు ఎదుర్కొనే పరిస్థితి. గుడివాడ వ్యాప్తంగా కొడాలి నాని అనుచరులు పేద, మధ్యతరగతి వర్గాల ఆస్తులను కబ్జా చేశారు. మేం అధికారంలోకి వచ్చిన 24 గంటల్లోనే కొడాలి నాని కబ్జాలో ఉన్న తొమ్మిది ఎకరాల స్థలాన్ని హక్కుదారులకు అప్పగించాం. తెదేపా ప్రజల తరపున పనిచేస్తుంది. ప్రజల డబ్బు కోసం ఆశపడే వాళ్లెవరూ తెదేపాలో లేరు" అని వివరించారు. థియేటర్ వాటాదారుడు యలవర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ... "ఏళ్ల తర్వాత నా ఆస్తిని చూసుకునేందుకు వచ్చాను. 75శాతం వాటా ఉన్న మేము.. మా కష్టాన్ని ఎమ్మెల్యే రాము దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయమని కోరాం. మా భాగస్వాముల హక్కుగా ఆస్తిని పరిరక్షించుకుంటాం" అని తెలిపారు.



# జల శక్తి అభియాన్ టీమ్ పరిశీలన

**విస్సన్నపేట జులై 16 (వార్తా ప్రభ ప్రతినిధి)** విస్సన్నపేట మండలంలో జల శక్తి అభియాన్ పనులకు సంబంధించి అధికారులు నరేగా ఆధ్వర్యంలో నిర్వహించిన పనులను పరిశీలించారు .రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్, చెక్ డామ్ ,తాతకుంట్ల గ్రామంలో మినీ పెర్కులాషన్ ట్యాంక్ పనులను , జలజీవన్ మిషన్ క్రింద నరసాపురం గ్రామం మండలంలో పలు గ్రామాలలో సంబంధిత అధికారులు పర్యవేక్షించారు . ఈ కార్యక్రమంలో జలశక్తి అభియాన్ కేంద్ర బృందం, ఆర్. మాధవరావు డైరెక్టర్ టెలి కమ్యూనికేషన్ సెంట్రల్ నోడల్ ఆఫీసర్ జలశక్తి అభియాన్ రేష్మ టెక్నికల్ ఆఫీసర్ జలశక్తి అభియాన్ ,ప్రాజెక్ట్ డైరెక్టర్ డ్వామా జె సునీత ఎస్ ఇఆర్ డబ్ల్యూ ఎస్ వెంకట రమణ ఎంపీడీవో విజయ్ కుమారి తాతకుంట్ల గ్రామ సర్పంచ్ ప్రొద్దుటూరి వెంకటేశ్వరరావు నరసాపురం గ్రామ సర్పంచ్ యమ్ నాగమణి ఏపీవో అనురాధ సెక్రటరీలు నరేగా సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులు వరి కలుపు నివారణలో సరైన జాగ్రత్తలు తీసుకోవాలి. డాక్టర్ ఫణి కుమార్



**కైకలూరు జులై 16 (వార్తా ప్రభ)** ఏలూరు జిల్లా, కైకలూరు నియోజకవర్గం,కైకలూరు మండలం వేమవరప్పాడు రైతు సేవా కేంద్రం వద్ద జరిగిన వరిలో కలుపు నివారణ మీటింగ్ లో వరిలో వచ్చే వివిధ రకాల గడ్డి జాతి వెడల్పాటి ఆకు కి సంబదించిన కలుపు నివారణకు పాటించవలసిన ముందు జాగ్రత్తలు, ఏ మందులు ఎంత మోతాదులో వాడలి, వరిలో వచ్చే వివిధ,రకాల చీడ పీడల నివారణ కి సంబందించిన విషయాలు రైతులకు వివరించి న ఏలూరు ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ ఫణికుమార్, ఏడిఏ గంగాధర రావు,ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎం ఏ ఓ దివ్య,వేమవరప్పాడు పంచాయితీ సెక్రటరీ రాకేష్ చంద్ర వి ఏ ఏవేముల గోపినాధ్,సర్పంచ్ నున్న రాంబాబు,బోయిన గోవర్ధన్,నున్న వెంకటేశ్వర రావు (కొండ)టీడీపి గ్రామ అధ్యక్షులు బోడావుల వసంత రావు జనసేన నాయకులు బోడావుల రవీంద్ర రాజు,టీడీపి నాయకులు బోడావుల శ్రీరాములు,మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఆలపాడు పన్నాస సుబ్బును పరామర్శించిన జనసేన,టిడిపి నాయకులు.



**కైకలూరు జూలై 16 (వార్తా ప్రభ)** ఏలూరు జిల్లా,కైకలూరు నియోజకవర్గం,కైకలూరు మండలం,ఆలపాడు లో జనసేన నాయకులు పన్నాస సుబ్బు అనారోగ్యానికి గురయ్యారు.వారిని పరామర్శించి ధైర్యం చెప్పిన తెలుగుదేశంపార్టీ నాయకులు వీరాబత్తిన సుధ,జనసేన నాయకులు మంగినేని రామకృష్ణ,దుర్గం శ్రీనివాస్,మండల టిడిపి ప్రధాన కార్యదర్శి పి.రాధకృష్ణ,జిల్లా టిడిపి రజక సాధికారిక డైరెక్టర్ కంచర్ల రామకృష్ణ,ఆలపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ,జనసేన పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్లాలి -జి.మోహన్ బాబు



**జి.కొండూరు: జులై 16 (వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రజా సమస్యలపై అధికారులు కోఆర్డినేషన్తో ముందుకు వెళ్లాలని ఎన్టీఆర్ జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి, జి.కొండూరు మండల మండల ప్రత్యేక అధికారి జి.మోహన్ బాబు అన్నారు.స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీడీవో ఏ.శ్రీనివాసరావు తో కలిసి మండలంలోని వివిధ శాఖల అధికారులు,గ్రామపంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మోహన్ బాబు మాట్లాడుతూ ప్రజలకు పారిశుద్ధ్యం,మంచినీటి సరఫరా వంటివి సమస్యలు లేకుండా చూడాలన్నారు. ప్రభుత్వ పథకాలు, సంక్షేమం,అభివృద్ధి కార్యక్రమాల గురించి తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వి.వి.ఎల్. నరసింహారావు, పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ మండల విస్తరణ అధికారి టి.భారతి, పిడిఎస్ డిటి మాధవీలత, ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈ నవీన్ కుమార్, ఎంపి ఓ రాం కుమార్, పంచాయతీరాజ్ ఏఈ,మండల విద్యాశాఖ అధికారి-1 పజ్జూరు వెంకట నరసింహారావు, ఐసిడిఎస్ మైలవరం ప్రాజెక్టు జి.కొండూరు, వెలగలేరు సెక్టార్ల సూపర్వైజర్లు డి.జోజి కటాక్షం,ఐ. అన్నమ్మ,ఇతర శాఖల మండల స్థాయి అధికారులు, మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొనినారు.

# మొహర్రం సందర్భంగా భారీ అన్నదానం

## హజరత్ జల్ జలాలే సాహెబ్ పంజా ఆధ్వర్యంలో ఏర్పాటు

**ఇబ్రహీంపట్నం జూలై 16(వార్తా ప్రభ ప్రతినిధి):–** మొహరం పర్వదినాన్ని పురస్కరించుకొని కొండపల్లి పట్టణ పరిధిలోని హజరత్ జల్ జలాలే సాహెబ్ పంజా వద్ద సోమవారం రాత్రి భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య మరియు జనసేన అధికార ప్రతినిధి అక్కల గాంధీ. సూఫీ మత గురువు అల్తాఫ్ బాబా ప్రత్యేక ప్రార్థనలు (ఫాతెహఖానీ) నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యం, ధర్మం కోసం చిన్న పెద్ద తేడా లేకుండా 72 మంది మహమ్మద్ ప్రవక్త వంశస్థులు కొన్ని రోజులపాటు ధర్మపోరాటం చేసి అశువులు బాసిన సందర్భంగా మొహరం 10 రోజులు ముస్లిం సోదరులు సంతాప దినాలుగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తొమ్మిదో రోజు పంజా నిర్వాహకులు అన్నదానం చేసినట్లు వివరించారు. బుధవారం భారీ ఊరేగింపుతో మొహరం ముగుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు బొలియసెట్టి శ్రీకాంత్, ముస్లిం మత పెద్దలు, అన్నదానానికి అధిక సంఖ్యలో హాజరయ్యారు.



# సమస్య పరిష్కారానికి కృషి చేస్తా: ఎమ్మెల్యే అయితాబత్తుల

**అమలాపురం ,జులై 16 (వార్తా ప్రభ ప్రతినిధి)** సమస్యలను పరిష్కరించాలని డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం నియోజకవర్గం గ్రామ సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్లు అసోసియేషన్ అమలాపురం శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు కలిసి వినతి పత్రం సమర్పించినారు.క్షేత్ర స్థాయిలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఎదురుకొంటున్నా ప్రధాన సమస్యలు, వారి ప్రమోషన్ ఛానెల్ గురించి ఆంధ్రప్రదేశ్ లో ఉన్న అన్ని ప్రభుత్వ ఇంజనీరింగ్ శాఖలో రేషనలైజ్ చేయమని కోరటం జరిగింది.దానికి ఎమ్మెల్యే సానుకులంగా స్పందించి ఇంజినీరింగ్ అసిస్టెంట్లు యొక్క సమస్యలను ముందుగా కలెక్టరుకు తెలియపరచి తదనంతరం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.



# సర్వేంద్రియానాం నయనం ప్రధానం -ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్

**నిజాంపేట్ జూలై 16 (వార్తాప్రభ):** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ప్రగతి నగర్ – మియాపూర్ రహదారిలోని ఏఎస్ఆర్ హైట్స్ నందు డాక్టర్ సాహిత్య తాటినేని, డాక్టర్ దివ్య రెడ్డి, డాక్టర్ చారుల్ సింగ్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన "బెస్ట్ విజన్ ఐ హాస్పిటల్" 2వ బ్రాంచ్ ను ఎమ్మెల్యే ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ మరో శాసనసభ్యులు మల్ రెడ్డి రంగా రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ మాట్లాడుతూ మన జీవితాలలో అన్నిటికంటే ముఖ్యమైనవి కళ్ళు అందుకే సర్వేంద్రియానం నయనం ప్రధానం అని అంటారన్నారు. అలాంటి కళ్లకు ఇబ్బంది వస్తే మంచి చికిత్సను అందిస్తూ ఇప్పటికే 5000 శస్త్ర చికిత్సలతో అత్యుత్తమ సేవలు అందిస్తున్న "బెస్ట్ విజన్ ఐ హాస్పిటల్" మరింత మందికి సేవలందిస్తుందని భావిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, అధ్యక్షులు రంగ రాయ ప్రసాద్, కార్పొరేటర్లు బాలాజీ నాయక్, కో అప్షన్ సభ్యులు సతీష్, మహిళా అధ్యక్షురాలు అర్పిత ప్రకాష్, నాయకులు సాంబశివ రెడ్డి, శ్రీకర్ గుప్తా, వైయస్సార్, స్టాలిన్ రెడ్డి, స్వామి తదితరులు పాల్గొన్నారు.



# చింతలు చితిమంటలు



మితిమీరిన చింతలు
గుండెల్లో నిప్పులు
హెచ్చితే మాత్రమూ
తగలబెట్టు బ్రతుకులు
అనారోగ్య కారకము
హాని చేయు కీటకము
చితిమంటలు చింతలు
తరిమికొట్టు దూరము
వ్యసనపడితే ముప్పు
తెచ్చిపెట్టు వ్యాధులు
అధిగమిస్తే ఒప్పు
తెప్పరిల్లు మనసులు
అనవసరం చింతలు
కలుగజేయు బాధలు
వదిలినచో దీవెన
హృదయాలకు సాంత్వన

**-గద్వాల సోమన్న**
9966414580

# ఆలయ పునః నిర్మాణం కోసం ఆలయ విరాళం

**ఏలూరు రోడ్ నున్నవరం జంక్షన్,జులై 16 (వార్తాప్రభ)** కృష్ణాజిల్లా బాపులపాడు మండలం సింగన్నగూడెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ గంగాపార్వతి సామెత సోమేశ్వర స్వామి ఆలయ పునః నిర్మాణం నిమిత్తం రేమల్లె గ్రామానికి చెందిన తుమ్మల చంద్రశేఖరరావు విజయలక్ష్మి దంపతులు స్వామివారి ఆలయానికి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి 51116/– రూపాయలు విరాళంగా ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. వారి కుటుంబ సభ్యులకు స్వామి వారి ఆశీస్సులు వారి మీద ఎల్లప్పుడూ అలాగే ఉండాలని ప్రార్థిస్తున్నాము ఆలయ అర్చకులు నాగేశ్వరరావు శర్మ. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బెజవాడ వెంకటకృష్ణారావు, ఆలయ కమిటీ చైర్మన్ నక్క శ్రీమన్నారాయణ, కొట్టే రాజా, పర్వత నేనే రాజా, చిన్నాల బోసు, మరీదు శీను, తదితరులు పాల్గొన్నారు.



# అక్రమార్కుల వల్ల వి ఎమ్ సి ఆదాయానికి భారీగా గండి

■ కెనాల్ రోడ్డు వద్ద వి ఎమ్ సి పార్కింగ్ స్థలాన్ని దర్జాగా కబ్జా చేసి అక్రమ వసూళ్లు చేస్తున్న అమ్మవారి ఆలయ కాంట్రాక్టర్. ■ వి ఎమ్ సి కమిషనర్ వెంటనే తగిన చర్యలు చేపట్టాలి ■ వైసీపీ నాయకులు పోతిన వెంకట మహేష్ సలహా



**విజయవాడ పశ్చిమ జులై 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అక్రమార్కుల వల్ల విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్ కి రావాల్సిన ఆదాయానికి భారీగా గండి పడుతుందని మున్సిపల్ కమిషనర్ వెంటనే స్పందించి అక్రమార్కుల ఆట కట్టించి మున్సిపల్కార్పొరేషన్ ఆదాయం పెంచాలని వైసీపీ నాయకులు పోతిన వెంకట మహేష్ మంగళవారం ఓ ప్రకటనలో అధికారులకు సలహా ఇచ్చారు. పశ్చిమ టిడిపి బిజెపి నాయకుల సహకారంతో వి ఎమ్ సి పార్కింగ్ స్థలానికి అమ్మవారి ఆలయ పార్కింగ్ టోకెన్లు జారీ చేస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని వి ఎమ్ సి అధికారుల మౌనంగా ఎందుకు వుంటున్నారని మహేష్ తన ప్రకటన లో ప్రశ్నించారు.వి ఎమ్ సి ఎస్టేట్ ఆఫీసర్ కాంట్రాక్ట్/టెండర్ సమయం పూర్తయి నెల రోజులు గడుస్తున్న ఎందుకు మరల టెండర్ పిలవకుండా అక్రమ వసూళ్లకు ఎవరి ప్రోద్బలంతో ఎందుకోసం సహకరిస్తున్నారని ఆరోపించారు.వి ఎమ్ సి ఆదాయానికి గండి కొడుతున్న అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు. ఈ కాంట్రాక్టు విషయమే కోర్టులో కేసు కూడా నడుస్తుంది అధిక ధరకు టెండర్ కోడ్ చేసిన వారికి కూడా ఎందుకు అవకాశం కల్పించడం లేదు అధికారులు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ తక్షణమే స్పందించి ఈ పార్కింగ్ కాంట్రాక్ట్ అక్రమ వసూళ్లపై తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నామని వైసీపీ నాయకులు పోతిన వెంకట మహేష్ తన ప్రకటన లో పేర్కొన్నారు.

# ప్రజారోగ్యాన్ని గాలికొదిలేసిన ప్రభుత్వం

## –వైసీపీ నగర అధ్యక్షులు మల్లాది విష్ణు ఆరోపణ



**విజయవాడ పశ్చిమ జులై 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్యాన్ని గాలికొదిలేసిందని విజయవాడ వైసీపీ నగర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఆరోపించారు. సీజనల్ వ్యాధుల నియంత్రణలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని.. పాలకులు, అధికారుల నిర్లక్ష్యం కారణంగా రాష్ట్రంలో పదుల సంఖ్యలో డయేరియా మరణాలు సంభవిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్క నెలలో ఇన్ని మరణాలు సంభవించడం ఇదే తొలిసారి అని ఆవేదన వ్యక్తంచేశారు. వర్షాకాలంలో వచ్చే సమస్యలు ముందుగా గుర్తించకపోవడం, డయేరియా ప్రభావిత ప్రాంతాలలో తగు చర్యలు తీసుకోకపోవడంతో ప్రజల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని నిప్పులు చెరిగారు. ముఖ్యంగా జగ్గయ్యపేట, తిరుపతి, విజయవాడ మొగల్రాజపురం, గుంటూరు, పిడుగురాళ్ల, ఉరవకొండ వంటి ప్రాంతాలలో అధిక సంఖ్యలో కేసులు నమోదవుతున్నా.. ప్రభుత్వ యంత్రాంగానికి చీమకుట్టినట్లుగా కూడా లేదని మండిపడ్డారు. అధికారుల నిర్లక్ష్యానికి కర్నూలు జిల్లా సుంకేశ్వరీ గ్రామంలో నాలుగేళ్ల చిన్నారి ప్రాణాలు కోల్పోగా.. తిరుపతిలో ఇద్దరు, పిడుగురాళ్లలో ఏడుగురు, జగ్గయ్యపేటలో ఆరుగురు అతిసారం కాటుకు బలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. జనం పిట్టల్లా రాలిపోతున్నా.. వైద్య ఆరోగ్య శాఖ, మున్సిపల్ శాఖల అధికారులు ఏమాత్రం పట్టనట్లు వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. మంత్రులు సైతం చోద్యం చూస్తూ.. నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించడం బాధాకరమన్నారు. అధికారంలోకి రాకముందు ఒకలా, వచ్చాక మరోలా నాయకులు వ్యవహరించడం సరికాదన్నారు. ఇకనైన ప్రభుత్వం స్పందించి బాధిత ప్రాంతాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, అన్ని రకాల సీజనల్ మందులు అందుబాటులో ఉంచాలని కోరారు. పారిశుద్ధ్యాన్ని మెరుగుపర్చి.. ప్రజలకు సురక్షిత త్రాగునీరు అందించాలన్నారు. లేకుంటే ఇప్పటివరకు సంభవించిన మరణాలన్నింటినీ ప్రభుత్వ హత్యలుగా భావించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. మరోవైపు నాయుడుపేట గురుకుల పాఠశాలలో కలుషిత ఆహారం తిని 139 మంది అస్వస్థతకు గురికావడం బాధాకరమని మల్లాది విష్ణు పేర్కొన్నారు. విద్యార్థుల ఆహారం విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులు, సిబ్బందిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇకపై విద్యార్థుల ఆరోగ్య భద్రత విషయంలో కఠినంగా వ్యవహరించాలని.. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా గురుకుల పాఠశాలల్లో ప్రభుత్వం మెరుగైన చర్యలు చేపట్టాలని సూచించారు.

# మాజీ ఎమ్మెల్యే వంశీ అనుచరుల ఆగడాలపై ఫిర్యాదులు

## – సత్వర చర్యలకు ఎమ్మెల్యే వెంకట్రావు ఆదేశం

**విజయవాడ, జులై 16 (వార్తా ప్రభ ప్రతినిధి)**గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ అనుచరుల ఆగడాలపై కలెక్టర్ డీకే బాలాజీ, ఎమ్మెల్యే వెంకట్రావు ఎదుట బాధితులు తమ గోడు వెళ్లబోసుకున్నారు. గన్నవరంలో సోమవారం నిర్వహించిన ప్రజాదర్బారులో సూరంపల్లి, ముస్తాబాద, పురుషోత్తపట్నం, గన్నవరం, కేసరపల్లి, బాపులపాడు, ఉంగుటూరుల నుంచి పెద్దఎత్తున వంశీమోహన్ బాధితులు తరలి వచ్చారు. సూరంపల్లికి చెందిన గొట్టిపూళ్ల రఘునాథ్కు తాత, తండ్రుల ద్వారా వారసత్వంగా సర్వే నంబరు–366లో సంక్రమించిన ఆరు ఎకరాల భూమిని మాజీ ఎమ్మెల్యే వంశీ మోహన్ అతని అనుచరులతో కబ్జా చేయించినట్లు బాధితుడు కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. కుటుంబ వివాదాలను అడ్డం పెట్టి నకిలీ ధ్రువపత్రాలతో తమని కొట్టి చిత్రహింసలకు గురి చేసి బలవంతపు రిజిస్ట్రేషన్లు చేయించుకున్నట్లు ఆరోపించారు. గన్నవరానికి చెందిన హైకోర్టు అడ్వొకేట్ సుంకర కృష్ణమూర్తికి సంబంధించి పది సెంట్ల స్థలాన్ని రెవెన్యూ అధికారులు ఇచ్చిన దొంగ పొజిషన్ ధ్రువపత్రాలతో వంశీ మోహన్ అనుచరులైన అనిల్కుమార్, మేచినేని బాబు, రామకృష్ణ ఐదేళ్లుగా ముప్పు తిప్పలు పెట్టారంటూ బాధితుడు ఎమ్మెల్యే వెంకట్రావు ఎదుట తన ఆవేదన వ్యక్తం చేశారు. వంశీమోహన్ అనుచరులు కుటుంబ వ్యవహారాల్లో జోక్యం చేసుకొని మానసికంగా వేధిస్తున్నారని పురుషోత్తపట్నానికి చెందిన కొడాలి సిరివర్ష ఫిర్యాదు చేశారు. తెదేపా కార్యాలయంపై దాడి కేసులో మాజీ ఎమ్మెల్యే వంశీ, అతని అనుచరులు రంగా, రాము తదితరులు అసలు దోషులని.. వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి మూల్పూరి కల్యాణి కోరారు. ఆయా ఫిర్యాదులపై స్పందించిన ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సత్వరమే విచారించి కేసులు నమోదు చేసి చర్యలు చేపట్టాలని డీఎస్పీ జయసూర్య, కలెక్టర్ డీకే బాలాజీని కోరారు.

# అయితే బీసీ మహిళ లేకుంటే ఎస్సీ మహిళ

## ◆ పావులు కదుపుతున్న శ్రేణులు




**విస్సన్నపేట జులై 16 (వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక మండల కేంద్ర గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ సర్పంచి ఎన్నికలలో తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు చాప క్రింద నీరులా యువ కెరటాలు పావులు కదుపుతున్నారు. వైరిపక్షాలతో గొడవలు జరిగినప్పుడు కొందరు శాంతియుతంగా సమస్య పరిష్కరించేందుకు అడుగులు వేస్తుంటే మరికొందరు శత్రు వర్గాన్ని సైతం మిత్ర వర్గంగా చేసుకునేందుకు పతకరచన చేయటం ఊహించని ట్విస్ట్ ఇవ్వటం యువ రాజకీయ నాయకుల ఎత్తులకు కొందరు కకా వికలం కావడం ఆశ్చర్య చెక్కుతులను చేస్తుంది . మేమున్నామంటూ భరోసా ఇస్తూ సంవత్సరం తర్వాత వచ్చే గ్రామపంచాయతీ ఎన్నికలకు నేడు రేపో ఉన్నట్లు ఎన్నికల క్యాంపెనింగ్ కు మించి సమీకరణలు చేయటం పోల్ మేనేజ్మెంట్ లో తలపండిన రాజకీయ నాయకులను మించి రాజకీయ అపర చాణక్యుల వలె సామాజిక వర్గాలపరంగా ఓటు బ్యాంకు కొల్లగొట్టేందుకు వార్డుల వారీగా పోటీ అభ్యర్థులను తయారు చేసుకోవడం కుటుంబాల వారీగా ఫలానా వ్యక్తి అయితే ఈ వార్డుకు మంచి జరుగుతుంది అని చెప్పటం సెకండ్ ఛాయస్ లేదన్నట్లు ప్రత్యక్షంగా వారు చేస్తున్న పనితీరు అందిస్తున్న ఆదరణ ఫలానా వ్యక్తికి ఓటు వేస్తే తమ జీవితాలకు భరోసా ఉంటుంది అనే నమ్మకాన్ని కల్పించడం ఇప్పటికే మౌత్ టాక్ తో జనంలోకి వెళ్లడం రాజకీయ చరిత్రలోనే విప్లవాత్మకమైన మార్పులకు నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టినట్లు అయిందని సర్వత్రా అనుకుంటున్నారు . రాబోయే కాలంలో పలానా వ్యక్తి గ్రామపంచాయతీ సర్పంచ్ గా గెలుస్తారు అనే రీతిన బెట్టింగులు జరిగే పరిస్థితి కూడా ఉన్నట్లు తెలుస్తోంది. బీసీ మహిళ రిజర్వేషన్ ప్రాతిపదికన పలు వ్యాపార కుటుంబాలు ముందుకు వస్తుంటే ఎస్ సి మహిళ రిజర్వేషన్ తెరపైకి వస్తే మంచికి మారుపేరు సేవా తత్పరత కలిగిన ఎన్ ఆర్ ఐ కుటుంబం సంబంధిత విశ్రాంత ఉపాధ్యాయ కుటుంబం నుండి మహిళ ఎన్నికల బరిలో నిలిచి తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు ఆసక్తి చూపుతున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి

# నిరంతరం డీసెల్టింగ్ పనులు చేస్తూ సైడ్ డ్రైనలలో మురుగు ప్రవాహానికి ఎటువంటి ఆటంకం లేకుండా చూసుకోండి

■ ఎప్పటికప్పుడు వ్యర్థ సేకరణ చేస్తూ పారిశుద్ధ నిర్వాహన పక్కాగా జరిపించండి ■ నగర ఇంచార్జి కమిషనర్ డాక్టర్ మహేష్ అధికారులకు ఆదేశాలు



**విజయవాడ పశ్చిమ జులై 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ డాక్టర్ ఏ మహేష్ తన పర్యటనలో భాగంగా మంగళవారం ఉదయం దేవినగర్, వన్ టౌన్,పాతబస్తీ, పంజా సెంటర్, ఆయుష్ హాస్పిటల్ రోడ్ క్షేత్రస్థాయిలో పర్యటించారు. పారిశుధ్య నిర్వహణ, మౌలిక సదుపాయాలు పరిశీలించారు.ముందుగా దేవినగర్లో విజయవాడ వైజాగ్ లైన్ దగ్గర గల అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణ పనులు ప్రారంభించేందుకు క్షేత్రస్థాయిలో ఇంజనీరింగ్ సిబ్బందితో పరిశీలించారు. తదుపరి వన్ టౌన్ జెండా చెట్టులో గల బి టీ రోడ్డు, పారిశుధ్య నిర్వహణ పరిశీలించారు. నిరంతరం డీసెల్టింగ్ పనులు చేస్తూ మురుగు ప్రవాహానికి ఎటువంటి ఆటంకాలు లేకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.అలాగే ఆయుష్ హాస్పిటల్ రోడ్, హై టెన్షన్ వైర్ రోడ్డు, రామవరపాడు నేషనల్ హైవే సర్వీస్ రోడ్ లో ఉన్న వర్షపు నీటిని నిలువలను పరిశీలించారు. ఇంజనీరింగ్ సిబ్బంది వర్షపు నీటి నిల్వలను లేకుండా చూడాలని ఆదేశాలు ఇచ్చారు.ప్రజలకి ఎటువంటి అసౌకర్యం కలగకుండా వ్యర్థాల సేకరణ ఎప్పటికప్పుడు చేస్తూ వ్యర్థాలను రోడ్డు మీద పారి వేయకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచితేనే సీజనల్ వ్యాధుల నుండి దూరంగా ఉండగలమని, అందుకు విజయవాడ నగరపాలక సంస్థ తగిన చర్యలు తీసుకుంటుందని, ప్రజలు కూడా నగరపాలక సంస్థకు సహకరిస్తూ చెత్తను వీధుల్లో పారవేయకుండా తమ వంతు కృషిని,సహకారాన్ని అందించాలని కోరారు.

# సుజనా చౌదరిని కలిసిన బైరెడ్డి, దారపనేని

**కనిగిరి జూలై 16 వార్తా ప్రభ ప్రతినిధి** విజయవాడ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు వై సుజనా చౌదరిని మంగళవారం విజయవాడలో తాడిగడప లోని క్యాంపు కార్యాలయంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పట్టు వస్త్రంతో సత్కరించి పుష్పగుచ్ఛం ఇచ్చి సన్మానించారు. ఈ సందర్భంగా సుజనా చౌదరి తో భేటీ అనంతరం బైరెడ్డి, దారపనేని మాట్లాడుతూ క్రియాశీలక రాజకీయాలలో రాజ్యసభ సభ్యులుగా, కేంద్ర సహాయ మంత్రిగా చేశారని, విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో బిజెపి శాసనసభ అభ్యర్థిగా పోటీచేసి ఘన విజయం సాధించారని, విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో బిజెపి జెండా రెపరెపలాడేందుకు సుజనా చౌదరి అహర్నిశలు కృషి చేశారని బైరెడ్డి జయరామిరెడ్డి, దారపనేని చంద్రశేఖర్ కొనియాడారు.



# శ్రీ కనకదుర్గమ్మ సన్నిధిలో విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి

**విజయవాడ పశ్చిమ జులై 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రిపై మంగళవారం శ్రీ అమ్మవారి ఆలయమునకు విజయవాడ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు సృజనా చౌదరి విచ్చేయగా ఆలయ కార్యనిర్వహణాధికారి కే ఎస్ రామారావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం వేద పండితులు వేదాశీర్వచనం చేయగా ఈవో అమ్మవారి ప్రసాదములు, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు. అనంతరం వీరు శ్రీ మల్లేశ్వర స్వామివారి ఆలయం చేరుకొని, స్వామి వారి దర్శనం చేసుకున్నారు. తరువాత మహమండపం 4 వ అంతస్తు చేరుకొని, ఈవో కార్యాలయం నందు ఆలయ అభివృద్ధి, మాస్టర్ ప్లాన్ పై ఈవో రామారావు , ఆలయ అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో మాస్టర్ ప్లాన్ లో అంశాలను వివరించగా గౌరవ శాసనసభ్యుల వారు పలు విషయములు అడిగి తెలుసుకున్నారు.అనంతరం శాసనసభ్యులు సుజనా చౌదరి మాట్లాడుతూ దుర్గమ్మ దర్శనం అయ్యాక ఈవో రామారావు, అధికారులతో కలిసి దుర్గ గుడి లో మౌలిక వసతులు పై చర్చించటం జరిగిందన్నారు. దుర్గ గుడి లో అభివృద్ధి, సమస్యల పరిష్కారం కోసం చర్చలు జరిగాయి. దుర్గ గుడి నీ పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. త్వరలో మరొక సమావేశంలో ఆర్థిక పరిస్థితి మరియు ఇతర విషయముల పై చర్చించి, ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.



# మయూరు శ్యామ్ దాతృత్వంతో అన్నదాన కార్యక్రమం



**గూడూరు, జులై 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శ్రీ కృష్ణ సేవా సమితి అధ్యక్షుడు డాక్టర్ బి. శ్యామ సుందరరావు (మయూరి శ్యామ్ యాదవ్) దాతృత్వం తో గుడూరు పట్టణం, గమళ్ళపాలెంలో ఉన్న ఓం సాయి రాం వసతి గృహం లోని నిరాశ్రయలకు నెలలో ఒక రోజు క్రమం తప్పకుండా జరిగే అన్నదాన కార్యక్రమాన్ని ఈ రోజు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ తాను చేసే ఈ సేవా కార్యక్రమాలకు ఆ దేవ దేవుడు శ్రీ కృష్ణ పరమాత్ముడు ఆశీస్సులు,తన తల్లిదండ్రులు కీర్తిశేషులు బండి కృష్ణయ్య , బండి వనమ్మ ల దీవెనలుతో పాటు మయూరి స్వీట్స్ అండ్ బేకరీ మరియు వనజాకృష్ణ కళ్యాణమండపం సహాయ సహకారాలతో నిర్వహించడం జరుగుతున్నదని మయూరి శ్యామ్ యాదవ్ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మయూరి శ్యామ్ యాదవ్ సతీమణి మహేశ్వరి మరియు కేర్ టేకర్ కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ న్యాయ దినోత్సవం




**కాకినాడ జులై 16 (వార్తా ప్రభ ప్రతినిధి)**సాంబమూర్తి నగర్లో గల ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో జూలై 17వ తేదీ అంతర్జాతీయ న్యాయ దినోత్సవ సందర్భంగా అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్టు కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ తెలిపారు. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ పీజీ కళాశాలల అకాడమిక్ డైరెక్టర్ డా.బి.ఈ.బి.ఎల్ నాయుడు మాట్లాడుతూ అంతర్జాతీయ న్యాయ దినోత్సవాన్ని అంతర్జాతీయ క్రిమినల్ జస్టిస్ దినోత్సవం అని కూడా పిలుస్తారు. మొదటగా ఇంటర్నేషనల్ క్రిమినల్ కోర్టు ఐసిసి రూమ్ స్టాటిట్యూడ్ 10వ వార్షికోత్సవం సందర్భంగా 2008లో ఇంటర్నేషనల్ జస్టిస్ డే ను సెలబ్రేట్ చేశారు అని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి అడ్వకేట్ లయన్ రాజహంతి రవిశంకర్ పట్నాయక్ అలాగే మానికి రెడ్డి ఫౌండేషన్ స్థాపకుడు డా.మానికి రెడ్డి సత్యనారాయణ ముఖ్య అతిథులుగా విచ్చేసారని అన్నారు. అలాగే తమ విద్యార్థులకు న్యాయపరమైన అంశాలను వివరించి వారి క్షేమం, అభివృద్ధి పలు అంశాలను చర్చించినందుకు ముఖ్య అతిథులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అడ్వకేట్ రాజా మహంతి రవిశంకర్ పట్నాయక్ మాట్లాడుతూ విద్యార్థులకు ఐపిసి 498 సెక్షన్ 12,13 ఆర్టికల్ 18,21 సెక్షన్లు పోక్సోదిశా, నిర్భయ, డొమెస్టిక్ వైలెన్స్ వంటిపలు చట్టాలను ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథి డా.మానికి రెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే సేవా భావం అలవర్చుకోవాలని ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించిన ఎన్.ఎస్.ఎస్ యూనిట్ని అభినందించారు. అంతేకాకుండా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చేస్తున్న కృషిని సమాజసేవను అభినందిస్తూ వాలంటీర్లకు సర్టిఫికేషన్, మెడల్స్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల జి.నాగ శ్రీకాంత్ ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సురేఖ దేవి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన రాష్ట్రస్థాయి మోడరన్ పెంటాథలాన్ క్రీడలు



**కాకినాడ జులై 16 (వార్తా ప్రభ ప్రతినిధి)**కాకినాడ డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ క్రీడా మైదానంలో జరిగిన 8వ రాష్ట్రస్థాయి మోడరన్ పెంటాథలాన్ ట్రయాథలాన్, బయాథలాన్ ఛాంపియన్షిప్- 2024 పోటీలలో భాగంగా ట్రయాథలాన్ పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మోడరన్ పెంటాథలాన్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డా.చప్పిడి వెంకటేశ్వరరావు, డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ చీఫ్ కోచ్ శ్రీనివాసరావు,అసోసియేషన్ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కృష్ణ ,డీఎస్ఎ కోచ్ అప్పల నాయుడు అసోసియేషన్ కార్యవర్గం సభ్యులు జగన్,శ్రీహరి, బి.ప్రసాద్ పిడిలు,వనుం ఉపేంద్రనాథ్,గాలి రవికృష్ణ,చంద్రశేఖర్, కరుణ, సూర్య పాల్,రాయపు రెడ్డి బాబి, డి. ప్రసన్నకుమార్ 10 జిల్లాల నుంచి సుమారు 300 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.



# రేవంత్ రెడ్డికి రాళ్లు పంపిస్తాం? - అబ్దుల్ సత్తార్.



**కూకట్ వల్లి,జులై 16 (వార్తాప్రభ):**పార్టీ ఫిరాయింపుల చట్టం తెచ్చిందే కాంగ్రెస్ పార్టీ కానీ ఇప్పుడేమో సిగ్గు లేకుండా ఇతర పార్టీల ఎమ్మెల్యేను రోజుకొకరిని చేర్చుకుంటున్నారని బి.ఆర్.ఎస్. సోషల్ మీడియా కన్వీనర్ అబ్దుల్ సత్తార్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో ఎన్నో సభల్లో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఒక పార్టీ నుంచి గెలిచిన ఎమ్మెల్యే మరో మరో పార్టీలో చేరితేరాళ్లతో కొట్టాలని చెప్పారన్నారు .ప్రస్తుతం అధికారంలోకి రావడంతో తాను కూడా అదే ధోరణి వ్యవహరిస్తూ అత్తకి ఆచారం చెప్పి కోడలు ఇంకెక్కడికి వెళ్లినట్టు... తాను ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీ మారే ఎమ్మెల్యేలు రాజీనామా చేసి మళ్లీ గెలవాలన్నారు. ఇప్పుడేమో దానికి విరుద్ధంగా పార్టీ ఫిరాయింపులు చేపడుతూ రోజుకు ఒక ఎమ్మెల్యేకు కండువా కప్పుతున్నాడన్నారు. అప్పుడేమో తానే పార్టీ పిరాయించిన వాళ్ళని రాళ్లతో కొట్టాలని ఇప్పుడు పార్టీలో చేర్చుకోవడం గుద్దరంగా ఉందన్నారు. అయితే ప్రస్తుతానికి రేవంత్ రెడ్డి దగ్గర రాళ్లు లేనట్టు ఉన్నాయి. ముఖ్యమంత్రి కి రాళ్లు పంపిస్తా అని హైదర్ నగర్ డివిజన్ బిఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ అబ్దుల్ సత్తార్ పేర్కొన్నారు. పార్టీకి పిరాయింపులు మంచిది కాదనీ, దీని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని, చట్టాన్ని మరింత బలోపేతం చేస్తామని,పార్టీ ఫిరాయింపులు జరిగిన రోజే వారి సభ్యత్వం రద్దు అయ్యే విధంగా చట్టం తీసుకొస్తామని మొన్నటి ఎన్నికల్లో సీఎం రేవంత్ రెడ్డి అన్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేసి తీరుతాం అన్నారనీ, 6 గ్యారంటీలో ఉచిత బస్సు మినహా ఏ ఒక్కటి ఇంతవరకు అమలు కాలేదని వారు ధ్వజమెత్తారు. ఓటు వేసిన ప్రజలను కూడా కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తుందని ఇలాంటి సిగ్గుమాలిన పని కాంగ్రెస్ పార్టీ చేయకూడదని కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి స్పష్టంగా చెప్పారన్నారు. దానికి వ్యతిరేకంగా జీవన్ రెడ్డి రాజీనామాకు కూడా సిద్ధపడ్డారని అబ్దుల్ సత్తార్ గుర్తు చేశారు. 2018 అసెంబ్లీ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ఎమ్మెల్యేలు చట్టం ప్రకారం విలీనం అవుతామని చెప్పారనీ, ఆ మేరకు సీఎల్పీని చట్టబద్ధంగా విలీనం చేశారనీ, కేసీఆర్ ఎలాంటి ఉల్లంఘనకు పాల్పడలేదు వారు పేర్కొన్నారు.

# ఆయుర్వేదంపై అవగాహన, ఉచిత వైద్య శిబిరాలు

**గన్నవరం జులై 16 (వార్తా ప్రభ ప్రతినిధి)**ఆయుర్వేద వైద్య విధానంపై ప్రజల్లో విస్తృతమైన అవగాహన కలిగించడమేగాక, ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నామని డాక్టరు బి.వెంకటేశ్వర్లు, డాక్టరు పి.మల్లిఖార్జునరావు తెలిపారు. గన్నవరం రోటరీ క్లబ్ గూడవల్లి ప్రభుత్వ ఆయుష్ ఆసుపత్రి సంయుక్తంగా గన్నవరంలోని రోటరీ ఆడిటోరియంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఆయుర్వేదంపై అపోహలు వీడి రుగ్మతలకు మంచి మందులు వాడి ఉత్తమ ఫలితాలు పొందొచ్చని వైద్యులు అన్నారు. ఆయుర్వేద మందులకు జబ్బు అలస్యంగా తగ్గుతుందని, వేడి చేస్తుందని అనుకుంటుంటారని, ఇందులో నలుసంత నిజమున్నా.. నీరు ఎక్కువగా తాగడం ద్వారా అలాంటి ఇబ్బందులను దూరం చేసుకోవచ్చన్నారు. యూభై ఏళ్లు పైబడిన వారు ఎదుర్కొనే అన్ని తరహా జబ్బులను నిరోధించగల మందులు ఆయుష్ ఆసుపత్రుల ద్వారా ఉచితంగా పొందొచ్చని అన్నారు. రుగ్మతకు ఫలితం వచ్చిందని తక్షణం మందులు మానేయడం సరికాదని, అలా చేస్తే మళ్లీ వ్యాధి తిరగబెట్టే అవకాశం




ఉంటుందని, ఈ మందులు ఎన్నినాళ్లు వాడినా ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవని వారు వివరించారు. ఈ ఉచిత ఆరోగ్య వైద్య శిబిరంలో రక్తపోటు, మధుమేహం, మోకీళ్ల నొప్పులు, థైరాయిడ్, మూత్ర విసర్జన సమస్యలు, గ్యాస్, అజీర్ణం, కాళ్ల తిమ్మిర్లు, వాపులు తదితర జబ్బులకు డాక్టర్లు వెంకటేశ్వర్లు, మల్లిఖార్జునరావులు చికిత్సలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. సుమారు వంద మంది ఈ శిబిరంలో వైద్య సేవలు పొందారు. ఈ కార్యక్రమంలో ఇద్దరు డాక్టర్లతోపాటు ఫార్మసిస్టు పి. కోటేశ్వరరావు, యోగా టీచర్లు వి. స్వాతి, సిహెచ్ చైతన్య, రోటరీ క్లబ్ గన్నవరం అధ్యక్షులు టిఎస్ఆర్ కె ప్రసాద్, కార్యదర్శి జి.వి. రవి బాబు, పూర్వపు అధ్యక్షుడు జాస్తి విజయ భూషణ్ కుమార్, రొటేరియన్లు జి. త్రివేది, జెబివి కుమార్, కాసనన్నేని బాబూరావు, పివిఎస్. రామబ్రహ్మం, అలాగే చిగురుపాటి మార్గబంధు, న్యాయవాది జాస్తి తాతారావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నాదెండ్ల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణం......ప్రాణ సంకటం

◆ అధ్వానంగా మారిన జి కొండూరు- గంగినేనిపాలెం కె జి వై రహదారి ◆ సోమవారం కురిసిన భారీ వర్షానికి జలమయమైన ఆర్ అండ్ బి రహదారి ◆ జి.కొండూరు గుడి సెంటర్లోని మలుపు వద్ద చెరువు ను తలపిస్తున్న రహదారి ◆ పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు, పాలకులు



**జి.కొండూరు,జులై 16 (వార్తా ప్రభ ప్రతినిధి):** జి.కొండూరు నుంచి గంగినేనిపాలెం వరకు కె జి వై ఆర్ అండ్ బి రహదారి లో ప్రయాణం ప్రాణ సంకటంగా మారింది. రహదారి పొడవు నా గోతులమయం. దీంతో వాహన చోదకులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది లు పడుతున్నారు. నిత్యం వందల వాహనాలు ఈ రోడ్డు పైనుంచి రాకపోక లు సాగిస్తుంటాయి. రహదారిపై పడిన గోతుల్లోకి మురుగు నీరు చేరడంతో వాహనాలు వెళ్లి వచ్చేటప్పుడు ఆ మురుగు నీరు స్థానికుల పైకి



చిమ్ముతోంది. గోతుల లోతు తెలియక వాహనచోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. రాత్రి వేళ పరిస్థితి మరీ ఇబ్బందికరంగా మారింది. ఎప్పుడు, ఎక్కడ పడతామోనని వాహనచోదకులు ప్రయాణికులు ఆందోళన చెందుతున్నా రు మహిళలు, చిన్న పిల్లలతో ద్విచక్రవా హనాలపై ప్రయాణించాలంటే హడలెత్తి పోతున్నారు. నిత్యం ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు రాకపోకలు సాగిస్తున్నా పట్టించుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సోమవారం కురిసిన భారీ వర్షానికి రహదారి జలమయం అయ్యింది. ముఖ్యంగా జి.కొండూరు గ్రామంలోని గుడిసెంటర్ సమీపంలోని మలుపు (టర్నింగ్) వద్ద రహదారి చెరువును తలపిస్తోంది. ఈ మలుపు వద్ద పెద్ద పెద్ద గుంటలు ఏర్పడ్డాయి. ఈ గుంటలలో మురుగునీరు చేరి రోజులు తరబడి నిల్వ ఉంటుంది. రహదారి పక్కన చిరు వ్యాపారులు, పాదచారులు తీవ్ర అసౌక ర్యానికి గురవుతున్నారు. శాఖ అధికారు లు స్పందించి రహదారి అభివృద్ధికి తక్షణ చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు,వాహనచోదకులు కోరుతున్నారు

# వచ్చే నెల 15నుండి ఐదు అన్న కేంటీన్లు

## కమిషనర్ వెంకటరావు



**కాకినాడ,జులై 16 (వార్తా ప్రభ ప్రతినిధి)** జిల్లా కేంద్రం కాకినాడలో ఆగస్టు 15 నుంచి ఐదు ప్రాంతాలలో అన్న కేంటీన్లను ప్రారంభించనున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ జే వెంకటరావు చెప్పారు. మంగళవారం ఆయన ఎస్ఈ పి సత్యకుమారి, ఇతర అధికారులతో కలిసి అన్న కేంటీన్లను ప్రతిపాదించిన ప్రాంతాలను సందర్శించారు. ఏర్పాట్లను పర్యవేక్షించి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా కమిషనర్ వెంకట రావు మాట్లాడుతూ జగన్నాధపురం అన్నమ్మగాటి, సంత చెరువు, వివేకానంద పార్క్, డైరీ ఫారం సెంటర్, బోట్ క్లబ్ ప్రాంతాలలో వీటిని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రతిపాదిత ప్రాంతాలలో అన్న కేంటీన్ల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే టెండర్లు పిలిచామని, గురువారం నాటికల్లా వీటిని ఖరారు చేస్తామని కమిషనర్ చెప్పారు. అన్న క్యాంటీన్ల ఏర్పాట్లను ఎస్ఈ సత్య కుమారి పర్యవేక్షణలో ఒక్కో కేంటీన్కు డిఈ స్థాయి అధికారిని ఇన్చార్జిగా నియమించి పనులు వేగవంతం చేస్తున్నామన్నారు. ఆగస్టు పదో తేదీ నాటికల్లా పనులన్నీ పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంట స్మార్ట్ సిటీ ఎస్ఈ వెంకటరావు, ఈఈ మాధవి, డిఈ సుబ్బారావు, ఏఈ రమేష్ బాబు తదితరులు ఉన్నారు.

# గర్భిణీ మహిళ పై దాడి

## రక్తశ్రవం జరగడంతో ఆసుపత్రికి తరలింపు!!!



**మచలీవట్నం జులై 16 (వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం మంగళవారం మూడు నెలల గర్భిణీ మహిళపై దాడికి పాల్పడిన బంధువులు కనికరం, జాలి లేకుండా మూకుమ్మడిగా దాడికి పాల్పడిన వైనం. మానవత్వం లేకుండా క్రూరంగా జంతువు లా ప్రవర్తించిన అక్క మామయ్య, ఆడబిడ్డ, అక్రమ సంబంధం పెట్టుకున్న ప్రియురాలు ఇతరులు. సేకరించిన వివరాలు ప్రకారం వేముల పద్మావతి అనే మహిళ ఘంటసాల మండలం శ్రీకాకుళం గ్రామంకు చెందిన తాపీ మేస్త్రి వేముల రామ శివ ఆంజనేయులు తో వివాహం జరిగింది . వీరి దాంపత్య జీవితంలో ఒక కుమార్తె ఉంది. వివాహం జరిగిన మొదటి రోజు నుంచి భార్యను అనుమానంతో , వేరే మహిళలతో అక్రమ సంబంధం పెట్టుకుని భార్యను వేధిస్తున్నాడు భర్త . ఇటీవల పద్మావతి కు ప్రభుత్వ ఉద్యోగం సచివాలయంలో ఏఎన్ఎం గా ఉద్యోగం వచ్చింది. ఉద్యోగం చేస్తున్న భార్యపై రోజురోజుకు వేధింపులు మితిమీరుతున్నాయి. అదే సమయంలో భర్త వేధింపులు తట్టుకోలేక పెద్ద మనుషుల మధ్య ఒప్పందంతో విడిగా ఉంటుంది భార్య పద్మావతి. మూడు నెలల క్రితం నుండి కుమార్తె తో కలిసి బందరులో ఒంటరి నివాసం ఉంటుంది. ఒంటరిగా ఉన్న భార్యను చూసి ఓర్వలేక భర్త రోజురోజుకు మానసికంగా వేధిస్తున్నాడు భర్త. అర్ధరాత్రి సమయం భార్య కు ఫోన్ చేస్తూంటాడు. భార్య ఫోన్ కు స్పందించకపోవడంతో తన కుమార్తెను చంపుతానని బెదిరింపులకు పాల్పడుతున్నాడు. మూడు నెలల నుంచి భార్య కాపురం కు రాకపోవడంతో భర్త వద్ద డబ్బులు లేక భార్య ను కాపురముకు రావాలంటు భార్య తండ్రిని పరిష్కారం చూపించమని పెద్ద మనుషుల మధ్య ఒప్పందం చేసుకున్నాడు. దీనికి భార్య అంగీకరించలేదు. దీనితో చనిపోవటానికి పురుగుల మందు తాగినట్టు నటించి బందరు లోని చిన్నపురం ఆసుపత్రి లో చేరాడు. భర్త బంధువులు జరిగిందంతా భార్యకు చెప్పగా చనిపోతాడేమోనని భావించి భార్య చూడడానికి తన చెల్లిని( లుక్క తిరుపతమ్మ) వెంటపెట్టుకొని వెళ్ళింది. ఆసుపత్రిలో భర్తను చూడటానికి వెళ్లిన భార్య పద్మావతి పై భర్త తండ్రి ఇతర బంధువులు దాడికి పాల్పడ్డారు. తన ముందు అక్క పై దాడికి పాల్పడిన వ్యక్తులను నిలువరించడానికి ప్రయత్నించింది లుక్క తిరుపతమ్మ ఆగ్రహించిన బంధువులు లూకా తిరుపతమ్మ పై దాడికి పాల్పడ్డారు (లూకా తిరుపతమ్మ మూడు నెలల గర్భిణి) ఇటీవల రెండు సంవత్సరాల క్రితం వివాహం జరిగిన తిరుపతమ్మ మూడు నెలల గర్భిణి. గర్భిణీ అని జాలి ,దయ లేకుండా దాడి చేశారు బంధువులు ఈ దాడిలో గర్భిణి లుక్క తిరుపతమ్మకు తీవ్ర రక్త స్రావం కావడం తో మచిలీపట్నం సర్వజన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు కుటుంబ సభ్యులు. తీవ్ర రక్తస్రావమైన తిరుపతమ్మకు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించారు. 24 గంటలు గడిస్తే గాని గర్భం పై ఏ విషయం తేల్చి చెప్పలేమని వైద్యులు చెప్పడంతో ఆందోళన చెందరు కుటుంబ సభ్యులు. దాడికి పాల్పడిన వారిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. గర్భిణీ పై దాడికి పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించాలని వేడుకుంటున్నారుకుటుంబ సభ్యులు. లుక్క తిరుపతమ్మ ఫిర్యాదు పై రంగంలోకి దిగిన ఇనుకుదురు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మాతా శిశు మరణాల నివారణకు వైద్యాధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి

## - జిల్లా కలెక్టర్



**మచిలీపట్నం జులై 16 (వార్తా ప్రభ ప్రతినిధి)**జిల్లాలో మాతా శిశు మరణాలు సంభవించకుండా ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ వైద్యాధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం ఆయన కలెక్టరేట్లోని గ్రీవెన్స్ మీటింగ్ హాల్లో మాతా శిశు మరణాలపై వైద్యాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు



ఈ క్రమంలో ఆయన జిల్లాకు సంబంధించిన ఆరు మాతా శిశు మరణాల కేసులను విచారించి, వారి మరణానికి గల కారణాలను వారికి చికిత్స చేసిన వైద్యులను, ఘటనా వివరాలను బాధితుల బంధువులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాతా శిశు మరణాలను నివారించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. ముఖ్యంగా హై రిస్క్ ప్రెగ్నెంట్ కేసుల విషయంలో వైద్యులు అప్రమత్తంగా వ్యవహరించాలని, ప్రాణనష్టం జరక్కుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు వారి పరిధిలోని గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరిస్థితులపై నిత్యం పర్యవేక్షించాలని, వారు ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్యం పొందుతున్నప్పటికీ అవసరమైన వైద్య పరీక్షలు, ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రలు వాడుతున్నది లేనిది ఆరా తీయాలని సూచించారు. గర్భిణీ స్త్రీలలో రక్తహీనత (అనీమియా) అనేక సమస్యలకు దారితీస్తుందని, మాతా శిశు మరణాలకు ఇది కూడా ఒక కారణంగా ఆయన పేర్కొన్నారు. వారిలో పోషకాహార లోపం తలెత్తకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వైద్యాధికారులు క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని, అందుకు గ్రామాలు, పట్టణాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ జి గీతాబాయి, డిసిహెచ్ఎస్ పి శ్రావణ్ కుమార్, వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ముద్దం నాగేశ్వరావుకు నివాళులర్పించిన బిజెపి టిడిపి టిడిపి నాయకులు



**కలిదిండి జులై 16 (వార్తా ప్రభ)** కీ"శే" ముద్దం నాగేశ్వరావు ప్రధమ వర్ధంతి ఏలూరు జిల్లా, కైకలూరు నియోజకవర్గం,కలిదిండి మండలం, పెదలంక గ్రామానికి చెందిన బిజెపి పార్టీ సీనియర్ నాయకులు ముద్దం భోగేశ్వరరావు తండ్రి నాగేశ్వరరావు ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని శాంతి నగర్ వెళ్లే రోడ్డులోని తమ గృహం వద్ద మంగళవారం నిర్వహించారు. కలిదిండి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోకల జోగిరాజు,మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ వల్లభనేనిశ్రీనివాస్ చౌదరి, ముద్దం బుజ్జి ,టిడిపి పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అంద్రాజు శ్రీనివాస్, బిజెపి పార్టీ నాయకులు పేటేటి సత్యనారాయణ, కోకా శ్రీనివాసరావు, దున్నబోగేశ్వరరావు, కొల్లాటి సత్యనారాయణ, అల్లూరి సతీష్ రాజు, మోకా రామకృష్ణ, సుబ్బరాజు, అక్కల బోసు లు పాల్గొని నాగేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# మానవత్వం చాటుకున్న గూట్ల రాజు (కువైట్ రాజు)



**కైకలూరు జులై 16 (వార్తా ప్రభ)** స్థానిక మండల పరిధిలోని రామవరం గ్రామస్థులు గూట్ల రాముడు శ్రీమతి అలివేలమ్మ దంపతుల 4వ కుమారుడు గూట్ల రాజు (కువైట్ రాజు) బ్రతుకు తెరువు కోసం కువైట్ వెళ్లి కష్టపడి సంపాదించిన, తన కష్టార్జితంలో కొంత భాగాన్ని పేదవారికి సహాయం చేయాలనే ఆలోచనతో గత కొంత కాలంగా రామవరంలో పేదవారికి సహాయం అందిస్తూ ఉన్నారు, కానీ ఆయన కువైట్ లో ఉంటూ ఈ సేవా కార్యక్రమం చేయడం కష్ట తరమవడంతో మాజీ సర్పంచ్ కుమారుడు గరికిముక్కు చిన్ని కి తెలుపగా గ్రామంలోని నలుగురు పేద వృద్ధుల పేర్లు సేకరించి వారికి తెలియజేశారు, అనంతరం ఆయన ఎమౌంట్ చిన్ని కి పంపగా ఆ ఎమౌంట్ ను వృద్ధులైన గూట్ల ఆంద్రూ, గరికిముక్కు ఎలిజబెత్, గరికిముక్కు జ్ఞాన సుందరి, దర్శి కరుణమ్మ లకు రాజు పేరు చెప్పి ఎమౌంట్ అందజేస్తున్న గరికిముక్కు చిన్ని, గూట్ల ఈశ్వర్.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188